



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 130 | గురువారం 16 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



## యూఎస్‌కు పోస్టల్ సర్వీసులు పున:ప్రారంభం



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** అమెరికాకు అన్ని రకాల తపాల సేవలు మళ్లీ షురూ అయ్యాయి. బుధవారం నుంచి ఆ సేవలు పున:ప్రారంభించినట్టు భారతీయ తపాలా శాఖ ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాల బాదుడు నేపథ్యంలో ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిచిపోయిన విషయం విదితమే. అయితే దాదాపు రెండు నెలల విరామం తర్వాత అమెరికాకు బుధవారం నుంచి అన్ని రకాల పోస్టల్ సర్వీసులు తిరిగి ప్రారంభయ్యాయయని భారతీయ పోస్టల్ శాఖ వివరించింది. అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) మార్గదర్శకాల ప్రకారం భారత్ నుంచి వెళ్లే షిప్‌మెంట్స్ కన్సైన్‌మెంట్ విలువలో 50 శాతం కస్టమ్స్ డ్యూటీ వర్తిస్తుందని వివరించింది. పోస్టల్ ఐటమ్‌లపై ప్రోడక్టును బట్టి సుంకాలు విధించడం లాంటివి ఉండదని స్పష్టం చేసింది. దీంతో చిన్న వ్యాపారులు, ఈ-కామర్స్ ఎగుమతిదారులతో పాటు సంబంధిత వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని పోస్టల్ శాఖ పేర్కొన్నది.

## కాల్పుల విరమణ పాక్, ఆఫ్ఘన్‌ల అంగీకారం


### - సరిహద్దు ఘర్షణల్లో 40మందికి పైగా మృతి



**ఇస్లామాబాద్-సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లు 48గంటల పాటు కాల్పుల విరమణకు అంగీకరించాయని పాక్ విదేశాంగ శాఖ బుధవారం తెలిపింది. అంతకుముందు ఇరుదేశాల సరిహద్దు ప్రాంతాల్లో తాజాగా చెలరేగిన ఘర్షణలు, అల్లర్లలో డజన్ల సంఖ్యలో పౌరులు, సైనికులు మరణించారు. 40మందికి పైగా ఆఫ్ఘన్ తాలిబన్ కార్యకర్తలను హతమార్చామని పాకిస్తాన్ ఆర్మీ తెలిపింది. తాలిబన్ల అభ్యర్థన మేరకు పాక్ ప్రభుత్వం, ఆఫ్ఘన్ తాలిబన్ ప్రభుత్వం తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమలు చేయాలని నిర్ణయించాయి. ఇది బుధవారం సాయంత్రం ఆరు గంటల నుండి 48గంటల పాటు అమల్లో వుంటుందని పాక్ విదేశాంగ శాఖ తెలిపింది. కాగా దీనిపై కాబూల్‌లోని తాలిబన్ అధికారుల నుండి వెంటనే ఎలాంటి స్పందన రాలేదు. ఆఫ్ఘన్‌తో గల సరిహద్దు ప్రాంతాల్లో ఆఫ్ఘన్ తాలిబన్లు పలుసార్లు దాడులకు దిగారని, వాటిని తాము విజయవంతంగా తిప్పికొట్టామని పాక్ ఆర్మీ అంతకుముందు ప్రకటించింది. ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే తాలిబన్లు ఈ దాడులకు దిగారని పేర్కొంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో స్పిన్ బోల్డక్ ఏరియాలో నాలుగు చోట్ల ఆఫ్ఘన్ తాలిబన్లు దాడులకు పాల్పడ్డారు. ఆ దాడులను తిప్పికొట్టే సమయంలో 15నుండి 20మంది తాలిబన్లను మట్టుబెట్టామని ఆర్మీ తెలిపింది. ఇంకా మరో రెండు మూడు ప్రాంతాల్లో కూడా ఇదే రీతిలో దాడులు జరుగుతున్నాయని తెలిపింది. నిషేధిత తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్ (టిటిపి)తీవ్రవాదులే ఈ దారుణాలకు తెగబడ్డారని పేర్కొంది. పాక్-ఆఫ్ఘన్ ఫ్రెండ్‌షిప్ గేటుకు ఆఫ్ఘన్ వైపు గల భాగాన్ని ఆఫ్ఘన్ తాలిబన్లు ధ్వంసం చేశారని, దీన్ని బట్టి వారి మనస్తత్వ ధోరణి అర్థహవుతోందని ఆర్మీ ప్రకటన పేర్కొంది.

# పథకాల అమలుపై.. క్షేత్రస్థాయి తనిఖీలు

### - ఆర్‌టిజిఎస్ సమీక్షలో సిఎం



**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథ కాల అమలుకు సంబంధించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ఆర్‌టిజిఎస్‌పై బుధవారం ఆయన అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ నెల నుండి చేపట్టనున్న ఈ తనిఖీల్లో సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో తెలుసుకోవడం ముఖ్య లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నట్లు, సుస్థిర విధానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిఎస్‌టి తగ్గింపు తరువాత ప్రజల నుండి అందిన ఫీడ్‌బ్యాక్‌ను ఈ సందర్భంగా సిఎం పరిశీలించారు. నిత్యావసరాలు, ఇతర వస్తువులపై పన్నులు తగ్గిన అంశాలపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. దీపావళి పండుగ తరువాత కూడా సూపర్ జిఎస్‌టి ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. జిఎస్‌టి 2.0పై కలిగే ప్రయోజనాలను సినిమా థియేటర్లలోనూ ప్రదర్శించాలని సూచించారు. అలాగే వన్‌గవర్నమెంటు వన్ సిటిజన్ విధానంలో ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని, వివిధ శాఖలు అందించే సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్తస్థాయిని అంచనా వేస్తామని సిఎం తెలిపారు. క్షేత్రస్థాయి వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని తెలిపారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. నవంబరు మొదటి వారంలో కలెక్టర్ల పనితీరుపై మదింపు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని అంశాలను రాజకీయంగా వినియోగించుకుని నేరాలు చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ తరహా వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఎం తెలిపారు. ఈ సమీక్షకు సమాచారపౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఐటి, ఆర్‌టిజిఎస్, ఎక్సైజ్, జలవనరులశాఖ అధికారులు హాజరయ్యారు.



## సమిష్టి కృషి వల్లే రాష్ట్రానికి గూగుల్

### - మంత్రి నారా లోకేష్

**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** సమిష్టి కృషి వల్లే రాష్ట్రానికి గూగుల్ వచ్చిందని, చరిత్ర సృష్టించాలన్న చరిత్రను తిరగరాయాలన్నా సిఎం చంద్రబాబుకే సాధ్యమని ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లిలోని నివాసంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి వల్ల రాష్ట్రానికి హానికరమన్నారు. 2014-19 మధ్య చంద్రబాబు ఇండియా లార్జెస్ట్ ఆటోమోటివ్ ఎఫ్‌డిఐ కియో తెచ్చారని, నేడు ఆ చరిత్రను తిరగరాస్తున్నామన్నారు. ఇండియా సింగిల్ లార్జెస్ట్ ఎఫ్‌డిఐ ఇన్వెస్టిమెంట్ ఇన్ హిస్టరీ, ఎపిలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతుందని తెలిపారు. అమెరికా వెలుపల గూగుల్ లార్జెస్ట్ డేటా సెంటర్ ఇదేనన్నారు. విశాఖ రూపురేఖలు మార్చబోతోందన్నారు. గూగుల్ పెట్టుబడి వల్ల 1.88 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయన్నారు. గూగుల్ కోసం చట్టాల్లో సవరణలు చేశామన్నారు. ఐటి సెక్రటరీ భాస్కర్, కార్తికేయ మిశ్రా వంటి అధికారులు ఈ ప్రాజెక్టు కోసం గ్రౌండ్ వర్క్ చేశారని తెలిపారు. నవంబరులో మరికొన్ని కీలక ప్రకటనలు ఉంటాయన్నారు. మేకిన్ ఇండియా పాలసీపై ప్రధాని సీరియస్‌గా పనిచేస్తున్నారని, పరిశ్రమల కోసం ఇతర రాష్ట్రాలతో పోటీపడటంలో తప్పులేదన్నారు.



## పంచాయతీల పునర్ వ్యవస్థీకరణతో మెరుగైన సేవలు

### - డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** పంచాయతీల పునర్ వ్యవస్థీకరణతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్‌కల్యాణ్‌తో అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం సమావేశమయ్యారు. పంచాయతీ పరిపాలనా వ్యవస్థలో పునర్ వ్యవస్థీకరణ చేపట్టడంపై పవన్ అభినందనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. 4 గ్రేడ్ల వ్యవస్థ కచ్చితంగా గ్రామీణ ప్రజలకు మేలు చేస్తోందని తెలిపారు. రూర్బన్ పంచాయతీలు గుర్తించి వాటిలో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. స్థానిక పాలనలో తీసుకొచ్చిన సంస్కరణలు క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో సిబ్బందే కీలకపాత్ర అని పేర్కొన్నారు. పంచాయతీలను 4 గ్రేడ్‌లుగా విభజించడం వల్ల 10 వేలమంది ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు లభిస్తాయని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులపై చర్యలు

### - డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెట్టినా, వ్యక్తులు, వ్యవస్థల ప్రతిష్టకు భంగం కలిగించేలా దురుద్దేశాలను ఆపాదిస్తూ అసత్య ప్రచారం చేసినా కఠిన చర్యలు తప్పవని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తున్న వారిలో కొంత మందిని ఇప్పటికే గుర్తించామన్నారు. సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించుకోవాలని, మతం, వర్గ, ప్రాంతీయ భావాలను రెచ్చగొట్టేలా పోస్టులు, వీడియోలు లేదా వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు అనివార్యమని పేర్కొన్నారు. వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాలతో ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్ సహాయంతో ఫేక్ కంటెంట్ క్రియేట్ చేసే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సామాజిక మాధ్యమాలు, నిర్మాణాత్మకమైన నిజాయతీతో కూడిన సమాచార మార్పిడికి వేదికగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## యూఎన్‌హెచ్‌ఆర్‌సీకి భారత్ ఏడోసారి ఎన్నిక

**న్యూయార్క్-సూర్య వాస్తవం, అక్టోబర్ 15** 2026-28 కాలానికి సంబంధించి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కౌన్సిల్‌కు (యూఎన్‌హెచ్‌ఆర్‌సీ) భారత్ ఎన్నికైంది. జెనీవాలో ఉన్న ఈ సంస్థకు భారత్ ఎన్నిక కావడం ఇది ఏడోసారి. మంగళవారం జరిగిన ఎన్నికల ఫలితాన్ని యూఎన్‌హెచ్‌ఆర్‌సీ ఓ సోషల్ మీడియా పోస్టులో ప్రకటించింది. మూడు సంవత్సరాల పదవీకాలం 2026 జనవరి 1వ తేదీన ప్రారంభమవుతుందని తెలిపింది. అపూర్వ మద్దతు అందించిన ప్రతినిధులకు ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధిగా వ్యవహరిస్తున్న పర్వతనేని హరీష్ కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛలకు భారత్ కట్టుబడి ఉన్నదని చెప్పడానికి ఈ ఎన్నిక ఉదాహరణ అని ఆయన చెప్పారు. ఈ పదవీకాలంలో ఆ లక్ష్యాల సాధనకు కృషి చేస్తామని అన్నారు. ఐరాస మానవ హక్కుల కౌన్సిల్‌లో 47 సభ్య దేశాలు ఉన్నాయి. వీటిని ఐరాస సర్వసభ్య సమావేశం ఎన్నుకుంటుంది. కౌన్సిల్‌లోని స్థానాలను ఐదు ప్రాంతీయ గ్రూపులు%%ఆఫ్రికా దేశాలు (13 సీట్లు), ఆసియా-పసిఫిక్ దేశాలు (13 సీట్లు), తూర్పు యూరోపియన్ దేశాలు (6 సీట్లు), లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలు (8 సీట్లు), పశ్చిమ యూరోపియన్, ఇతర దేశాలకు (7 సీట్లు) కేటాయిస్తారు. 2006లో కౌన్సిల్‌ను ఏర్పాటు చేయగా 2011, 2018, 2025లో మినహా భారత్ వరుసగా సభ్యురాలిగా ఎన్నికవుతూనే ఉంది. 2006లో తొలిసారి కౌన్సిల్ ఎన్నిక జరగ్గా 190 దేశాల్లో అత్యధికంగా 173 దేశాలు మనల్ని బలపరిచాయి. తాజాగా భారత్‌తో పాటు అంగోలా, చిలీ, ఈక్వెడార్, ఈజిప్ట్, ఎస్టోనియా, ఇరాక్, ఇటలీ, మారిషస్, పాకిస్తాన్, స్లొవేనియా, దక్షిణాఫ్రికా, బ్రిటన్, వియత్నాం దేశాలు కూడా కౌన్సిల్‌కు ఎన్నికయ్యాయి.

## బాణాసంచా కేంద్రాలపై పోలీసుల దాడులు

**విశాఖపట్నం-సూర్య వాస్తవం, అక్టోబర్ 15** విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి అదేశాలతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దీపావళి మందుగుండు తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు చేశారు.ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా బాణసంచా నిల్వలు కలిగి ఉన్నారనే విశ్వసనీయ సమాచారంతో వారిని అదుపులోనికి తీసుకొని, వారి వద్ద నుంచి బాణసంచా సామాగ్రి, ముడి సరుకుని స్వాధీనం చేసుకున్నారు.బాణసంచా సామాగ్రి ని పర్మిషన్ గాని లైసెన్స్ లేదని గుర్తించారు.దీంతో వారిపై కేసులు నమోదు చేశారు.న్యూపోర్ట్ పోలీసు స్టేషన్,గాజువాక పోలీసు స్టేషన్ పరిధిలోని హై స్కూల్ రోడ్ ఏరియా లో నివాసం ఉంటున్న బొద్దు గాంధీ వద్ద లక్ష రూపాయల విలువైన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.బాణ సంచా నిల్వలు, దుకాణాల ఏర్పాటు, అమ్మకాలలో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నకిలీ మద్యంపై వైకాపా నిరసన

**ఒంగోలు-సూర్య వాస్తవం, అక్టోబర్ 15** నకిలీ మద్యంతో కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని మాజీ మంత్రి సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒంగోలులో భారీ ఎత్తున పార్టీ శ్రేణులతో నిరసన ప్రదర్శన చేశారు. నకిలీ మద్యాన్ని అరికట్టాలని, తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ధనార్జనే ప్రాధాన్యం అన్నట్టుగా నకిలీ మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నాడని విమర్శించారు. కూటమి పాలనలో నకిలీ మద్యం తయారీ కుటీర పరిశ్రమగా తయారైందని మండిపడ్డారు. నకిలీ మద్యం సేవించి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది మృతిచెందారని ఆందోళన వ్యక్తం చేశారు.

## భారతదేశాన్ని కట్టడి చేయండి..
## ప్రపంచ వాణిజ్య సంస్థకు చైనామొర

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** భారతదేశాన్ని కట్టడి చేయాలంటూ దాయాది దేశం చైనా ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)కి మొరపెట్టుకుంది. భారతదేశంలో ఇవి(ఎలక్ట్రానిక్ వెహికల్స్), ఇంకా బ్యాటరీ ఉత్పత్తులపై ఆ దేశ ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు మా కొంప ముంచుతున్నాయని డబ్ల్యూటీవోకి ఫిర్యాదు చేసింది. ఎలక్ట్రిక్ వాహనాలు, ఇంకా బ్యాటరీ ఉత్పత్తికి సంబంధించిన భారతదేశపు సబ్సిడీ కార్యక్రమాలను సవాలు చేస్తూ.. చైనా ప్రపంచ వాణిజ్య సంస్థకు అధికారిక ఫిర్యాదును దాఖలు చేసింది.పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ(ఓూఈఆూఓ) ప్రకారం, భారతదేశం చేస్తున్న సబ్సిడీ చర్యలు, దిగుమతి ప్రత్యామ్నాయ సబ్సిడీలకు సమానమని ఫిర్యాదులో ఆరోపించింది. ఇవి డబ్ల్యూటీవో నిబంధనల ప్రకారం నిషేధించబడ్డాయని పేర్కొంది. ఈ సబ్సిడీలు వేగంగా పెరుగుతున్న విద్యుత్ వాహనాలు, బ్యాటరీ రంగాలలో భారతీయ పరిశ్రమలకు అన్యాయమైన పోటీ ప్రయోజనాన్ని ఇస్తాయని కూడా చైనా ఆరోపించింది.అంతేకాదు, ఈ అంశంపై డబ్ల్యూటీవో దగ్గర సంప్రదింపులకు రావాలని భారత్‌కు చెప్పాలని చైనా కోరింది. భారతదేశం అనుసరిస్తున్న అన్యాయమైన పద్ధతులను వివరించి సరిదిద్దాలని ప్రపంచ వాణిజ్య సంస్థను చైనా అభ్యర్థించింది. భారతదేశ విధానాల వల్ల ప్రభావితమైన తమ దేశీయ పరిశ్రమల హక్కులు, ప్రయోజనాలను కాపాడటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా చైనా ప్రభుత్వం తన ఫిర్యాదులో కోరింది.

## ప్రధాని సభకు తరలి వెళ్లిన తెలంగాణ ఆర్టీసీ బస్సులు

**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** కర్నూలు జిల్లాలో 16న జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహాసభకు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రత్యేక బస్సులను పంపినట్లు బర్కత్ పురా డిపో మేనేజర్ మంజుల తెలిపారు. బుధవారం డిపో ఆవరణలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆర్టీసీ పైఅధికారుల ఆదేశానుసారం నగరం లోని 16 డిపో ల నుండి దాదాపు 20 బస్సుల చొప్పున కర్నూలు జిల్లాకు ప్రత్యేకంగా పంపినట్టు తెలిపారు. అంతేకాకుండా నగరంలోని ఆయా డిపోల నుండి ఆర్టీసీ బస్సులను అక్కడికి పంపినట్లు అధికారులు వెల్లడించారు.

## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంక దీపక్ రెడ్డి

**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంక దీపక్ రెడ్డి పేరు ఖరారు అయింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు అభ్యర్థిని బిజెపి ప్రకటించింది. లంకల దీపక్ రెడ్డి పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2023 లోనూ జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ లో బిఆర్ ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా దీపక్ రెడ్డి ఉన్నారు.

### సునీత నామినేషన్

**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబరు 15:** జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి జరగనున్న ఉపఎన్నికల ప్రక్రియ వేడెక్కింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీత తన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర ముఖ్య నేతలతో కలిసి ఈరోజు ఆమె షేక్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తొలి సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు.సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ అత్యంత పట్టుదలగా ఉంది.ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అక్టోబర్ 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 24వ తేదీ వరకు గడువు విధించారు. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

# ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్

అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబర్ 15:

రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది సర్కార్. నకిలీ మద్యం నివారణకు పలు నిబంధనలను ఎక్సైజ్ శాఖ అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై ప్రతి మద్యం బాటిల్‌ను క్యూర్ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని నిబంధన విధించింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తప్పని సరిగా స్కాన్ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్‌ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. 'ఇక్కడ విక్రయించే మద్యం క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది, నాణ్యమైనదని ధృవీకరించాం' అని బోర్డులు పెట్టాలని నిబంధనల్లో తెలిపింది. వినియోగదారులకు విక్రయించే ముందు, అమ్ముతున్న ప్రతి మద్యం బాటిల్ ప్రామాణికతను ధృవీకరించాలని నిబంధన విధించింది ప్రభుత్వం. మద్యం బాటిల్‌పై సీల్, క్యాప్, హోలోగ్రామ్ స్థితి, ప్రామాణికతను తనిఖీ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్‌లో 'డైలీ లిక్కర్ జెన్యునైనెస్ వెరిఫికేషన్ రిజిస్టర్' అమలు చేయాలని ఆదేశించింది. రిజిస్టర్‌లో అమ్మిన మద్యం బ్రాండ్లు, బ్యాచ్ నంబర్,రిజిస్టర్లో నమోదు చేయాలని ఆర్డర్స్ పాస్ చేసింది. క్యూఆర్ కోడ్ తనిఖీ చేసిన సమయం, స్టాంప్, స్టేటస్ ఫలితాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డేటా ద్వారా రియల్ టైమ్ డేటాలో ప్రదర్శించాలని నిబంధన పెట్టారు. ఎక్సైజ్ సిబ్బంది ప్రతి రోజూ మద్యం దుకాణం, బార్లలో ర్యాండం విధానంలో తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

# ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం

**- బీసీ సమాజాన్ని మోసం చేస్తున్నారు.. కిషన్ రెడ్డిపై రాజాసింగ్ ఘాటు వ్యాఖ్యలు**

**హైదరాబాద్- సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** తాజాగా మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడ ల్లా లేదా ప్రముఖ నాయకుడు వచ్చినప్పు డల్లా, భవిష్యత్తులో ఒక బీసీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతాడని అందరూ అం టారు. తెలంగాణలో చిన్న ఎన్నికల గాని పెద్ద ఎన్నికల గాని వస్తే బీసీలనే మర్చిపో తారు.' అని రాజాసింగ్ ఆరోపించారు. 'బీసీలు మన తెలంగాణ భారతీయ జనతా పార్టీ లోపట ఎక్కడున్నారో కొద్ది చెప్తారా కిషన్ రెడ్డి. నేను ఇంతకు ముందు ఎప్పుడూ ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు లేదా ఓబీసీల గురిం చి మాట్లాడలేదు. నేను హిందూత్వం గురించి మాత్రమే మాట్లాడుతాను. కానీ నేను ఈరోజు దాని గురించి మాట్లాడటానికి కారణం మీ రు ప్రతి ఎన్నికల్లో బీసీ కార్డును ప్లే చేసి, బీ సీ సమాజానికి మీరు మోసం చేస్తారు. అందుకే నేను ఈరోజు చెప్పాల్సి వచ్చింది.' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై రాజాసింగ్ మరోసారి తన మాటల తూటాలను వది లారు. అయితే తాజాగా నిన్న(మంగళవా రం) కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మె ల్యే రాజాసింగ్ ఆరోపణలు చేశారు. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిజీ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్ని కలో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు? జూబ్లీ హిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతు న్నారు. బీఆర్ఎ?సను గెలిపిస్తారా? కాంగ్రె స్‌ను గెలిపిస్తారా..? అని సోషల్ మీడియా లో మిమ్మల్ని జనాలు అడుగుతు న్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. మీ గౌర వం ప్రమాదంలో ఉందా ?' అని రాజాసింగ్ వ్యాఖ్యలు చేశారు.

# బిర్యానీలో మండ్రకప్ప..

**అమలాపురం-సూర్య వాస్తవం, అక్టోబరు 15:** వాతవారణం ముసురేసింది.. జోరుగా వర్షాలు కురుస్తున్నాయి.. ఇంక వెంటనే గుర్తకు వచ్చేది వేడి వేడిగా ఘుమఘుమలాడే బిర్యానీ కదా.. సరిగ్గా ఇలాగే బిర్యానీ తెచ్చుకున్న నలుగురు కుర్రాళ్లు పార్శిల్ విప్పి తింటుండగా పార్శిల్లో అనుకోని అతిథి కనిపించింది.. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఓహోటల్ నుంచి తెచ్చుకున్న బిర్యానీ పార్శిల్‌లో చికెన్ పీస్‌లతో పాటు చనిపోయిన మండ్రకప్ప ఉన్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.. అయితే ఈ బిర్యానీ తిన్న ముగ్గురు యువకుల్లో ఒక యువకుడు చనిపోయాడని, మరో ఇద్దరు అస్వస్థతకు గురయ్యారని ప్రచారం సాగుతోంది.. ఇదిలా ఉంటే దీనిపై ఎవ్వరూ ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదు చేయకపోగా ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియా గ్రూపుల్లో తెగ సర్క్యులేట్ అవుతోంది..వారం రోజుల క్రితం అమలాపురంలోని కొంకాపల్లికి చెందిన ముగ్గురు యువకులు అమలాపురంలోని ప్రముఖ హోటల్ నుంచి బిర్యానీ పార్శిల్ తెచ్చుకున్నారు. ముగ్గురు సగం వరకు తినేశారు.. ఇంతలో చికెన్ ఫ్రై పీసులతో కలిపి ఏగిపోయిన కొంచెం డిఫరెంట్‌గా వారి కంట పడింది.. సరిగ్గా పరిశీలించిన వారికి షాక్ అవ్వాల్సి వచ్చింది.. బిర్యానీ పీసులతో కలిపి ఏగిపోయిన మండ్రకప్ప కనిపించింది. దీంతో కంగారు అయిన వారు వెంటనే దానిని వీడియో తీసి తిరిగి అదే హోటల్‌కు పట్టుకెళ్లి చూపించినట్లు తెలిసింది.. దీనికి ఆ హోటల్ నిర్వాహకులు తప్పు ఒప్పుకుని మరో పార్శిల్ ఇస్తామని చెప్పారని, అయితే అప్పటికే వారికి ఆరోగ్యంలో తేడా రావడంతో ఆసుపత్రికి వెళ్లారని ప్రచారం జరుగుతోంది. ఇందులో ఒక యువకుడికి సీరియస్ అవ్వగా ఆ యువకుడిని కాకినాడలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడని చెబుతున్నారు.అయితే ఈ ఘటనపై బాధితులు ఎవ్వరూ బయటకు రాకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే ఆ హోటల్ నిర్వాహకులు కూడా ఆ వ్యక్తి మృతిచెందింది తమ హోటల్‌లో ఫుడ్ తిని మాత్రం కాదని, అతనికి అప్పటికే సివీరియర్ హెల్త్ ఇష్యూలు ఉన్నాయని, మందులు వేసుకోవడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల అతను మృతిచెందాడని వైద్యులే తేల్చి చెప్పారని సదరు హోటల్ యాజమాన్యం చెప్పకొస్తుందంటున్నారు. అమలాపురంలో మాత్రం ప్రముఖ హోటల్‌లో తెచ్చుకున్న బిర్యానీ పార్శిల్‌లో చనిపోయిన మండ్రకప్ప రావడం వాస్తవమేనని స్థానికంగా చర్చ జరుగుతోంది.. బిర్యానీ తెచ్చుకుని తింటున్న క్రమంలో ఆ పార్శిల్‌లో మండ్రకప్ప రావడంతో ఆ పార్శిల్‌ను వెనక్కు తెచ్చి హోటల్ వారికి చూపించడంతో వారు తప్పు ఒప్పుకున్నారని, అంతే కాకుండా ఆ యువకుడి ఆసుపత్రి బిల్లు కూడా హోటల్ యాజమాన్యమే కట్టిందని ప్రచారం జరుగుతోంది.. అయితే బాధితుడు మృతిచెందాడని చెబుతున్న వారి కుటుంబ సభ్యులు కానీ, మరో ఇద్దరు యువకులు కానీ ఈ దుమారంపై మాట్లాడడం లేదు.. బిర్యానీ పార్శిల్ లో మండ్రకప్ప వచ్చిందని, అది తిన్న ముగ్గురు యువకుల్లో ఒకరు మృతిచెందాడని జరుగుతోన్న రచ్చపై సదరు హోటల్ యజమానితో ఏబీపీ దేశం మాట్లాడింది. అయితే దీనిపై సదరు యాజమాని మాట్లాడుతూ తమ హోటల్ కు సంబందించిన బిర్యానీ పార్శిల్‌లో అటువంటిదేమీ వచ్చినట్లు తమ దృష్టికి రాలేదని, ఒక వేళ వచ్చి ఫుడ్ పాయిజన్ అయ్యుంటే అది పట్టు కెళ్లింది కేవలం ఆ ముగ్గురూ మాత్రమే కాదని, చాలా మంది పార్శిళ్లు తీసుకెళ్తారని, పార్శిల్‌లో మండ్రకప్ప వచ్చిందని చెబుతున్న ముగ్గరు అస్వస్థతకు గురికావాలి కదా అటువంటిదేమీ జరగలేదంటున్నారు. అయితే మృతిచెందిన యువకుడికి తీవ్ర అనారోగ్య సమస్యలున్నాయని వారి కుటుంబికులే తెలిపారని, మందులు సక్రమంగా వాడకపోవడం వల్లనే అతను మృతిచెందినట్లు కుటుంబికులు, వైద్యులు నిర్ధారించాని ఆయన తెలిపారు. అమలాపురంలో హోటళ్లలో జరుగుతోన్న దారుణాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కనీస చర్యలు కరవయ్యాయని ప్రజలు మండిపడుతున్నారు. గతంలో హెటళ్లపై అధికారులు దాడులు చేసిన క్రమంలో కుళ్లిపోయిన మాసం పదార్థాలు, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు గుర్తించి కేసులు రాశారు.. అయితే ఈదాడులు జరిగి రెండేళ్లకు పైబడినా అసలు ఇటీవల కాలంలో ఎటువంటి దాడులు చేయకపోవడం వల్లనే ఈ పరిస్తితి తలెత్తుతోందంటున్నారు. ప్రతీ హోటల్స్‌లోనూ ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారుల ఫోన్ నెంబర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు.

# గడ్చిరోలి పోలీసుల భారీ విజయం

**- ఫడ్నవీస్ చేతికి తన తుపాకీ సమర్పణ**

**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబరు 15:** మావోయిస్టులపై పోరాటంలో మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసులు భారీ విజయం సాధించారు. ఎలాంటి రక్తపాతం లేకుండా, ఒకేసారి 61 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు గడ్చిరోలి పోలీసుల వద్దకు వెళ్లి లొంగుబాటు విషయం చెప్పారు. ఆయనతో పాటు మరో 60 మంది ఆయుధాలు వీడతారని స్పష్టం చేశారు. అయితే మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలోనే లొంగిపోతానని.. అప్పుడే తన లొంగుబాటు ప్రకటన చేయాలని కండీషన్ పెట్టారు.ఈ విషయాన్ని గడ్చిరోలి పోలీసులు రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కు తెలిపారు. మంచి కోసం తాను ఓ అడుగు ముందుకేశారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్, సోను అలియాస్ భూపతి తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. సాయుధ మార్గాన్ని విడిచిపెడుతున్న సందర్భంగా ఫడ్నవీస్ చేతికి తన తుపాకీ సమర్పించారు. ప్రభుత్వంతో శాంతి చర్చలు జరిపి జన జీవన స్రవంతిలోకి రావాల్సిన మల్లోజుల కోరిక నెరవేరింది. మల్లోజులతో పాటు 60 మందికి పైగా సహచర మావోయిస్టులు బుధవారం ఉదయం ఫడ్రవీస్ సమక్షంలో గడ్చిరోలి పోలీసుల




ఎదుట లొంగిపోయారు.గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయంలో మావోయిస్టుల లొంగుబాటు జరిగింది. 61 మంది మావోయిస్టుల లొంగుబాటు అవుతున్నారని సీఎం, హోంమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు సీఎం ఫడ్నవీస్, పోలీసులకు తమ ఆయుధాలను సమర్పించారు. భూపతి అలియాస్ సోనుతో పాటు, మరో ఇద్దరు ప్రముఖ మావోయిస్టులు.. మొత్తం 61 మంది ఆయుధాలను వీడారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని మహారాష్ట్ర వైపు ఉన్న దక్షిణ గడ్చిరోలి జిల్లాలోని దట్టమైన అడవిలో మావోయిస్టులు లొంగిపోవాలని నిర్ణయం ప్రకటించడంతో దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. గడ్చిరోలి చరిత్రలో అతిపెద్ద లొంగుబాటు ఇది. అయితే మల్లోజుల వేణుగోపాల్ రావు పేరు ప్రముఖంగా వినిపించింది. ఎవరీయన మావోయిస్టు పొలిట్‌బ్యూరో సభ్యుడు మరియు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను అలియాస్ భూపతి నక్సల్ ఉద్యమానికి కేంద్రంగా నిలిచారు. మూడు దశాబ్దాలకు పైగా పోలీసులు, భద్రతా బలగాలకు ముచ్చెమటలు పట్టించిన మల్లోజుల వేణుగోపాల్ తెలంగాణలోని పెద్దపల్లికి చెందినవారు. మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో తండ్రి వెంకటయ్య పాల్గొన్నారు. చిన్ననాటి నుంచి తండ్రి ప్రభావం పిల్లలపై ఉండేది. ఆయన నుంచి స్ఫూర్తి పొందిన వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు పిలుపుతో ఉద్యమబాట పట్టారు. చదువు అయ్యాక అన్న పిలుపు మేరకు అడవిబాట పట్టి ఉద్యమంలో చేరారు. అంచెలంచెలుగా ఎదిగిన మల్లోజుల మావోయిస్టు పార్టీలో పోలిట్ బ్యూరో సభ్యుడు స్థాయికి చేరారు. మల్లోజుల మీద రూ.6 కోట్ల రివార్డ్ ఉందని గడ్చిరోలి పోలీసులు తెలిపారు.రాష్ట్ర మావోయిస్టు దళానికి నాయకత్వం వహించిన మల్లోజుల కొంతకాలం నుంచి ఆయుధాలు వీడాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా గడ్చిరోలి పోలీసులను ఆశ్రయించి లొంగుబాటు గురించి చెప్పారు. ఆయన కండీషన్ మేరకు సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లగా అక్కడ మల్లోజుల వేణుగోపాల్, 60 మంది లొంగిపోయారు. అభయ్ అనే పేరుతో మావోయిస్టు పార్టీ తరఫున లేఖలు విడుదల చేసేవారు. మావోయిస్టు పార్టీలో ఆయనను భూపతి, అభయ్, వివేక్ అనే పేర్లతో పిలిచేవారని సమాచారం.

## సంపాదకీయం

### ఆరెస్సెస్ చుట్టూ కర్ణాటక రాజకీయాలు

ఒకవైపు ప్రియాంక్ ఖర్గే.. ఇంకోవైపు యతీంద్ర సిద్ధరామయ్య.. ఇద్దరు కాంగ్రెస్ యువ నేతలు ఆల్ ఆఫ్ సడెన్ గా ఆరెస్సెస్ పై విరుచుకుపడడం కర్ణాటక రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. ఒకరు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొడుకు. ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వంలో మంత్రి. మరొకరు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కొడుకు. ఎమ్మెల్సీగా ఉన్నారు. ఒకరు ఆరెస్సెస్ ను బ్యాన్ చేయాలి.. పబ్లిక్ ఈవెంట్లకు ఎలాంటి పర్మిషన్లు ఇవ్వొద్దంటే.. మరొకరు.. ఆరెస్సెస్, తాలిబాన్ మైండ్ సెట్ ఒకటే అని, హిందూయిజాన్నే మొత్తం తీసుకురావాలనుకుంటోందన్నారు. దీంతో ఒక్కసారిగా అలజడి పెరిగింది. ఉన్నట్లుండి ఈ ఇద్దరూ ఆరెస్సెస్ ను టార్గెట్ చేసుకోవడం వెనుక ఏం జరుగుతోందన్నది కీ ఫ్యాక్టర్ గా మారింది. అసలు కర్ణాటకలో ఆరెస్సెస్ ఉండొద్దు.. ఆ పదమే వినిపించొద్దు.. యూత్ మైండ్ సెట్ పాడు చేస్తున్నారు.. రాజ్యాంగ వ్యతిరేక పనులు చేస్తున్నారంటూ ప్రియాంక్ ఖర్గే కౌంటర్ ఇచ్చారు. సంఘ్ పై విమర్శల వరకు అయితే వివాదం ఉండేది కాదు. ప్రభుత్వ స్థలాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే సీఎం సిద్ధరామయ్యకు లేఖ రాసిన తర్వాత కర్ణాటకలో రాజకీయ వివాదం చెలరేగింది. కర్ణాటక కాంగ్రెస్ లో సంఘ్ వ్యతిరేక రాగాలు. లేఖలో ఏముందంటే.. ప్రభుత్వ పాఠశాలలు, ఆట స్థలాలు దేవాలయాలలో సంఘ్ శాఖలు, సమావేశాలను నిర్వహించడం ద్వారా పిల్లలు, యువతలో విభజన ఆలోచనలను ఆర్ఎస్ఎస్ వ్యాపింపజేస్తోందని ఆరోపించారు. అలాంటి కార్యక్రమాలు రాజ్యాంగ విరుద్ధమని, జాతీయ ఐక్యతా స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. వాటిని పూర్తిగా బ్యాన్ చేయాలని స్వరం పెంచుతున్నారు. పోలీసుల అనుమతి లేకుండా జరిగే సంఘ్ శాఖల్లో దండ ఉపయోగిస్తారని, కర్రసాములు ఉంటాయని, పిల్లలు, యువతపై చెడు ప్రభావాన్ని చూపుతాయన్నారు ప్రియాంక్ ఖర్గే. అందుకే ప్రభుత్వ గ్రౌండ్లలో, బైఠక్ అనో, సాంఘిక్ అనో ఏ సమావేశం పెట్టినా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలన్నారు. ఆ దిశగానే కర్ణాటకలో కథ ముందుకెళ్లింది. సర్కార్ కూడా సంఘ్ కార్యకలాపాలపై అడుగు ముందుకేస్తోంది. కర్ణాటక కాంగ్రెస్ నేతల్లో సంఘ్ వ్యతిరేక స్వరాలు. ప్రియాంక్ ఖర్గే అక్కడితో ఆగలేదు. ఆర్ఎస్ఎస్ ప్రతిపాదించిన ఫండమెంటలిస్టిక్ భావజాలం కారణంగా భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై షూ విసిరే వాతావరణం ఏర్పడిందన్నారు. రాజ్యాంగం ఆదర్శాలను ? ఐక్యత, సమానత్వం సమగ్రతను ? నిలబెట్టే లక్ష్యంతో పని చేసుకువెళ్దామని, అలాంటి ప్రయత్నాలను నిరోధించే లక్ష్యంతో పని చేసే వ్యక్తులను సంస్థలను అడ్డుకోవాలన్న స్వరాలు కర్ణాటక కాంగ్రెస్ లో పెరుగుతున్నాయి. అయితే కర్ణాటకలో ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలను ప్రైవేట్‌గా నిర్వహించుకోవచ్చుని, ప్రభుత్వ సంబంధిత స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో మాత్రం అనుమతించొద్దంటున్నారు. సంఘ్ ను తాలిబాన్లతో పోల్చిన యతీంద్ర. అటు మల్లికార్జున ఖర్గే కుమారుడు అలా లేఖ రాయగానే.. ఇలా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు యతీంద్ర సిద్ధరామయ్య రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను తాలిబన్లతో పోల్చడం పెను దుమారానికి కారణమైంది. తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకి భారత పర్యటన సందర్భంగా యతీంద్ర ఈ కామెంట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. మరో కాంగ్రెస్ నాయకుడు బికె హరిప్రసాద్ కూడా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. సో కర్ణాటక కాంగ్రెస్ లో ఇప్పుడు ఆరెస్సెస్ వ్యతిరేక స్లోగన్స్ పెరుగుతున్నాయి. కోరస్ పెరుగుతోంది. ఉన్నట్లుండి ఎందుకిలా? సంఘ్ గురించి ఏం తెలుసు అని బీజేపీ కౌంటర్. సంఘ్ పై కాంగ్రెస్ నేతలు ఇంతలా ఫైర్ అవుతుంటే.. బీజేపీ ఊరుకుంటుందా.. గట్టిగానే కౌంటర్లు ఇస్తోంది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం, ఆ సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలు తెలియని వారు మాత్రమే ఇలాంటి కామెంట్లు చేస్తారని కర్ణాటక బిజెపి అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర కౌంటర్ ఇచ్చారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రియాంక్ ఖర్గే రాసిన లేఖ ఆయన మూర్ఖత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. కాంగ్రెస్ రెండు మూడు సార్లు ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిందని, కానీ తర్వాత ఆ నిషేధాలను ఉపసంహరించుకుందని విజయేంద్ర అన్నారు. మరి తప్పు లేకపోతే బ్యాన్ ఎందుకు ఎత్తేస్తారని క్వశ్చన్ చేశారు. ఆరెస్సెస్ వ్యతిరేక కామెంట్లు అన్నీ పదవులు కాపాడుకునేందుకు, గాంధీ కుటుంబాన్ని సంతృప్తి పరచడమే లక్ష్యంగా ఉన్నాయంటోంది బీజేపీ. సంఘ్ సేవను ఖర్గే అభినందించారన్న కర్ణాటక బీజేపీ. ఈ డైలాగ్ వార్ సందర్భంగా కర్ణాటక బిజెపి మల్లికార్జున ఖర్గేకు సంబంధించి ఓ ఫోటో షేర్ చేసింది. ఈ ఫోటో 2002 నాటిది. ఇందులో మల్లికార్జున ఖర్గే ఉన్నారు. బెంగళూరులోని నాగవారాలో జరిగిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమానికి మల్లికార్జున్ ఖర్గే హాజరైన ఈ పాత ఫోటోను షేర్ చేసింది బీజేపీ. 2002లో కర్ణాటక హోం మంత్రిగా ఉన్నప్పుడు వెళ్లిన సీన్ ను ఎగ్జాంపుల్ గా చూపింది. మీ నాన్న స్వయంగా క్యాంప్ ను సందర్శించి, సామాజిక సేవా కార్యకలాపాలను అభినందించి, పూర్తి సహకారాన్ని అందిస్తే.. ఇవాళ మీరు కాంగ్రెస్ హైకమాండ్‌ను ఆకర్షించేందుకు షో చేస్తున్నారా అని ప్రియాంక్ ఖర్గేను ఉద్దేశించి కామెంట్ పెట్టింది. ప్రజలను హెచ్చరించడానికే తన తండ్రి వెళ్లాడన్న ప్రియాంక్. అయితే ఈ పోస్ట్ పై ప్రియాంక్ ఖర్గే రియాక్ట్ అయ్యారు. బిజెపి వాదన తప్పుడు ప్రచారం అని కొట్టిపారేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా ప్రజలను హెచ్చరించడానికే తన తండ్రి అప్పటి పోలీస్ కమిషనర్ సాంగ్లియానాతో కలిసి ఆరెస్సెస్ క్యాంప్ సైట్ దగ్గరికి వెళ్లారని పోస్ట్ పెట్టారు. దేశ చట్టానికి కట్టుబడి ఉండాలి లేదా పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి అని మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారన్న మాటల్ని గుర్తు చేశారు. సో మొత్తంగా కర్ణాటకలో ఇప్పుడు ఆరెస్సెస్ కేంద్రంగా సరికొత్త పొలిటికల్ గేమ్ సడెన్ గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. అటు ఖర్గే కుమారుడు, ఇటు సిద్ధరామయ్య కుమారులిద్దరూ సంఘ్ కు వ్యతిరేకంగా ఒకేసారి రాగం ఎత్తుకోవడంతో తెరవెనుక ఏం జరిగి ఉంటుందా అన్న చర్చ జరుగుతోంది.

# లిక్కర్ స్కామ్ వైసీపీ వైపు టర్న్ అవుతుందా?



**విజయవాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** ఆంధ్రప్రదేశ్ లో కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. జోగి రమేష్ ఈ కేసులో ప్రధాన కారకుడుగా ఏ1 నిందితుడు జనార్ధన్ రావు చేసిన ఆరోపణలు ఇప్పుడు ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయి. తాను వైసీపీ హయాంలోనే నకిలీ మద్యాన్ని తయారు చేశానని జనార్ధన్ రావు ఎక్సైజ్ విచారణలో తెలిపారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను ఆ కార్యక్రమాన్ని మానేశానని చెప్పుకొచ్చారు. అయితే జోగి రమేష్ ఫోన్ చేసి టీడీపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇరకాటంలో పెట్టేందుకు తిరిగి నకిలీ మద్యం తయారు చేయాలని చెప్పడంతోనే తాను తిరిగి ఈ పనికి పూనుకున్నానని నిందితుడు జనార్ధన్ రావు చెప్పడం వైసీపీని ఇబ్బందుల్లోకి నెట్టేలా కనిపిస్తుంది. ములకలచెరువు మద్యం కల్తీ మద్యం కేసులో జనార్ధన్ రావు సంచలన విషయాలు వెల్లడించారు. జనార్ధన్ రావు వీడియో ఒకటి బయటకు రావడంతో సంచలనంగా మారింది. మాజీ మంత్రి జోగి రమేష్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేశానని, టీడీపీ అధికారంలోకి రాగానే ఆపానని జనార్ధన్ రావు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. తనకు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జోగి రమేష్ ఫోన్ చేసి నకిలీ మద్యాన్ని తయారు చేయాలని కోరినట్లు జనార్ధన్ ఎక్సైజ్ అధికారుల విచారణలో తెలిపినట్లు ఆ వీడియోలో జనార్ధన్ రావు చెప్పడాన్ని బట్టి చూస్తే జోగి రమేష్ చుట్టూ కల్తీ మద్యం ఉచ్చు ఆయన చుట్టూ బిగుసుకుంటుందని చెప్పొచ్చు. మరొకవైపు జనార్ధన్ రావు ఫోన్ పోయిందని చెప్పినా సిమ్ ను యాక్టివ్ చేసే పనిలో ఎక్సైజ్ అధికారులున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నకిలీ మద్యం కేసులో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మొన్ననే జోగి రమేష్ అన్నారు. కొందరిని ఇరికించే కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. దానికి తగినట్లుగానే జనార్ధన్ రావు కూడా జోగి రమేష్ పేరు చెప్పడంతో ఆయనను విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. జోగి రమేష్ ను ఎప్పుడైనా అదుపులోకి తీసుకోవచ్చన్న ప్రచారం జరుగుతుంది. 2021లోనే విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారు చేశానని జనార్ధన్ ఒప్పుకోవడం, జోగి రమేష్ ప్రమేయం ఉందని చెప్పడంతో నకిలీ మద్యం కేసు వైసీపీ వైపు టర్న్ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది. వైసీపీ నేతలు మాత్రం జనార్ధన్ రావు వీడియో చూస్తుంటే కుర్చీలో కూర్చోబెట్టి కావాలని చెప్పించినట్లు కనపడుతుందని అంటున్నారు. తమపై బురదను కడుక్కోలేక వైసీపీపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

**చాట్ లీక్... కలకలం**

ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం కేసు మరో సంచలన ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడు జనార్దన్ రావు , మాజీ మంత్రి జోగి రమేష్ మధ్య జరిగిన వాట్సాప్ చాట్ లీక్ అవ్వడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ చాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, రాజకీయ వర్గాల్లో పెను కలకలం సృష్టిస్తోంది.

**చాట్‌లో వెల్లడైన సంచలన విషయాలు**

వాట్సాప్ చాట్ ప్రకారం.. వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీకి పాల్పడినట్లు నిందితుడు జనార్దన్ రావు అంగీకరించాడు. ఈ చాట్‌లో బయటపడిన కీలక అంశాలు ఇవీ.వ్యాపారం ఆపమని ఆదేశం: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, జోగి రమేష్ ఆదేశాల మేరకే నకిలీ మద్యం వ్యాపారం ఆపేశామని జనార్దన్ రావు వెల్లడించారు. తిరిగి ప్రారంభించమని ఆదేశం: ఏప్రిల్ 2025లో జోగి రమేష్ ఫోన్ చేసి, "టిడిపి ప్రభుత్వంపై చెడ్డపేరు తెచ్చేలా మళ్లీ తయారీ మొదలు పెట్టు" అని చెప్పినట్లు చాట్‌లో స్పష్టంగా ఉంది. తంబళ్లపల్లి నియోజకవర్గంలో సూచన: అక్కడి నుంచి మొదలుపెడితే చంద్రబాబు ప్రభుత్వంపై బురద జల్లవచ్చు అని జోగి రమేష్ సూచించినట్లు వివరించారు.వేర్వేరు పేర్లతో గదులు అద్దెకు తీసుకుని, మద్యం తయారీకి యంత్రాలు ఏర్పాటు చేశారు. దీని తర్వాత సాక్షి మీడియా ముందు ఉంచి లీక్ ఇచ్చి రైడ్ చేయించడం, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్లాన్‌ను ఈ చాట్‌లో స్పష్టంగా వెల్లడించారు.జనార్దన్ రావు ఫిర్యాదు ప్రకారం, జోగి రమేష్ చిన్నప్పటి పరిచయాన్ని అడ్డుపెట్టుకుని నమ్మించి మోసం చేశాడని పేర్కొన్నాడు. అలాగే, ఈ వ్యవహారంలో జై చంద్రారెడ్డికి అసలు సంబంధం లేదని స్పష్టం చేశాడు.

**జోగి రమేష్ స్పందన..**

ఈ వ్యవహారంపై జోగి రమేష్ మొదట స్పందిస్తూ, జనార్దన్ రావు ఎవరో తనకు తెలియదని, తనపై కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆ తర్వాత, పరిచయం ఉన్నప్పటికీ స్నేహితుడేమీ కాదని, జనార్దన్ తన ఇంటికి రాలేదని, సంబంధం లేని విషయాలను వెల్లడించాడని తెలిపారు.ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఏలూరు రేంజ్ ఐజీ నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయబడింది. సిట్ అధికారులు ఇప్పటికే సీసీ ఫుటేజీలను సేకరించినట్లు సమాచారం. జోగి రమేష్‌పై ఆరోపణలు, అసలు కుట్రదారులు ఎవరు అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

**రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం స్పందన**

మాజీ మంత్రి జోగి రమేష్ పేరు తెరపైకి రావడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కుట్రజరిగిందన్న ఆరోపణలు రాజకీయవర్గాల్లో పెద్ద సంచలనం సృష్టించాయి. ప్రభుత్వం ఈవ్యవహారంపై కఠినంగా ఉండాలని, ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉన్నా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.నకిలీ మద్యం కేసు రాజకీయంగా పెను దుమారం రేపనుంది. జనార్దన్ రావు?జోగి రమేష్ చాట్ లీక్, ఇతర సాక్ష్యాలు సిట్ దర్యాప్తుకు మార్గం చూపుతున్నాయి. ఈ కేసులో వచ్చే రోజుల్లో రాజకీయ పరిణామాలు, అధికారుల చర్యలు రాష్ట్రంలో ప్రధాన అంశాలుగా మారనున్నాయి.

## నాగబాబు మౌనం దేనికి సంకేతం



**విజయవాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** జనసేన ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. అయితే గత కొద్దిరోజులనుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి పెద్దగా ప్రస్తావించడం లేదు. ఎక్స్ లోనూ పోస్టు కనిపించడం లేదు. దీనికి ప్రధాన కారణం తన అన్న చిరంజీవిపై అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలే కారణమని అంటున్నారు. సహజంగా నాగబాబు తన సోదరులు ఎవరిపైనా విమర్శలు వస్తే అసలు ఊరుకోరు. ఆయన వెంటనే కౌంటర్ ఇస్తారు. కానీ కూటమి ప్రభుత్వంలో ఉండటంతో పాటు తాను పార్టీ ఎమ్మెల్సీగా ఉండటంతో నాగబాబు కొంత తనను తాను సంబాళించుకుని సంయమనంతో వ్యవహరిస్తున్నారని అంటున్నారు. నిజానికి చిరంజీవి ఫ్యాన్స్ హైదరాబాద్ లో మీటింగ్ పెట్టినప్పుడు కూడా నాగబాబుకు తెలిసే జరిగిందంటారు. ఆయనను సంప్రదించిన తర్వాతనే చిరంజీవి బ్లడ్ బ్యాంకులో మీటింగ్ వారు పెట్టుకున్నారని, అయితే తాను మాత్రం పెదవి విప్పకుండా కొంత సంయమనం పాటించారని చెబుతున్నారు. అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ మాట్లాడిన దానికి మెగా స్టార్ చిరంజీవి ఒక ప్రకటన చేసి ఊరుకున్నారు. అయితే మెగా ఫ్యాన్స్ మాత్రం ఇప్పటికీ సోషల్ మీడియాలో నందమూరి బాల కృష్ణకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతూనే ఉన్నారు. దీనిని కూడా నాగబాబు కానీ, పవన్ కల్యాణ్ కానీ ఎవరూ ఖండించలేదు. అసలు ఆ విషయాన్ని ఇద్దరూ ఇంతవరకూ ప్రస్తావించ లేదు. గతంలో బాలకృష్ణపై నాగబాబు చేసిన విమర్శలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ అంటే ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి మౌనంగా ఉన్నారని భావించినా నాగబాబు సైలెంట్‌గా ఉండటానికి మాత్రం కారణం రాజకీయ కారణమేనని అంటున్నారు. అయితే మౌనంగా ఉన్నప్పటికీ తన కోపాన్ని సన్నిహితుల వద్ద నాగబాబు ప్రస్తావిస్తున్నట్లు సమాచారం. నాగబాబు విదేశాల నుంచి వచ్చిన చిరంజీవితో భేటీ అయిన సందర్భంలోనూ ఈ ప్రస్తావన రావడంతో చిరంజీవి కూడా ఆ విషయాన్ని వదిలేయాలని సూచించడంతో నాగబాబు మౌనంగా ఉన్నారని అంటున్నారు. అయితే తన అన్న చిరంజీవిపై చేసిన వ్యాఖ్యల నుంచి ఇంకా తేరుకోలేని నాగబాబు మాత్రం ప్రస్తుతం ఏపీ రాజకీయాల విషయంలో మాత్రం పెద్దగా స్పందించడం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

## సివిల్ వివాదాల్లో పోలీసులు తలదూర్చవద్దు

- గీత దాటితే వేటు తప్పదు: డీజీపీ శివధర్ రెడ్డి



**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** సివిల్ వివాదాల్లో పోలీసులు తలదూర్చవద్దని, సివిల్ వివాదా లను పరిష్కరించిన పోలీసు స్టేషన్లు, సంబంధిత అధికా రులపై తక్షణమే వేటు పడుతుందని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. హోం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ ఎవరూ సివిల్ వివాదాల్లో తల దూర్చవద్దని కోరుతూ రాష్ట్ర పోలీసులనుద్దేశించి రాసిన అంతర్గత లేఖలో శివధర్ రెడ్డి పేర్కొన్నారు. సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయన్న సంగతి ప్రతి పోలీసుకూ తెలుసునని, అయినా వాటిపై దృష్టి సారించే అధికారు లపై కఠిన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదన్న డీజీపీ.. అవినీతి, అక్రమాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు..

## విమానాశ్రయ భద్రత చర్యలపై సమీక్ష



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయ భద్రత చర్యలపై శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ బుధవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ప్రతి సంవత్సరం విమానాశ్రయ డైరెక్టర్, కలెక్టర్లు, కమిటీ సభ్యులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు.ప్రతి ఏడూ రెండు పర్యాయాలు నిర్వహిస్తారు ఇందులో భాగంగా బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విమాన ఆశ్రయ డైరెక్టర్, కమిటీ సభ్యులు విమానాశ్రయంలో తీసుకుంటున్న భద్రత చర్యలు గురించి పలు సూచనలు చేశారు. అనంతరం విమానాశ్రయ డైరెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్ డి ఓ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాకానిని మర్యాదపూర్వకంగా కలిసిన సంజీవయ్య, సత్యనారాయణరెడ్డి





**పెళ్ళకూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, చిల్లకూరు గ్రామానికి చెందిన రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి, మాజీ ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి సోమవారం నెల్లూరులోని వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక సమస్యలు, పార్టీ బలపరిచే అంశాలపై చర్చించారు. అనంతరం పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతలో మూతబడ్డ సచివాలయాలు..!

- కలెక్టర్ గారూ ఇటు చూడండి సార్
- సచివాలయ పర్యవేక్షణ గాలికి వదిలేసిన ఫలితం




**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** అనంతపురం కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్(నవోదయ కాలనీ)లో గల 40, 41వ వార్డు సచివాలయాలకు బుధవారం మధ్యాహ్నం 3.48గంటలకు వెళ్లగా... ఉద్యోగులు అందరూ తలుపులు మూసేసి వెళ్ళిపోయారు. జిల్లా కేంద్రంలో..అదీ కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలో ఉన్న సచివాలయ పరిస్థితి ఇలా ఉంటే ఇక మారుమూల ప్రాంతాల్లో సచివాలయ ఉద్యోగుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. నవోదయ కాలనీలోని సచివాలయాల్లో ఎప్పుడూ ఇదే పరిస్థితి కనిపిస్తోందని ప్రజలు ఆరోపించారు.

## పంటల సంరక్షణపై రైతులకు సూచనలు





**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** గుత్తి మండలం వన్నెదొడ్డి క్లస్టర్‌లో వన్నెదొడ్డి,కరడికొండ,బాచుప ల్లి,గ్రామా సమీప పంట పొలాల లో వ్యవసాయ పరిశోధన స్థానం రేకులకుంట నుండి వన్నెదొడ్డి క్లస్టర్‌లోని వన్నెదొడ్డి కరిటికొండ బా చుపల్లి గ్రామాలలోని ఆముదం కంది వేరు శనగ పంటలను శాస్త్ర వేత్తలు డాక్టర్ అరుణకుమారి డా క్టర్ లక్ష్మణ్ మరియు వారి సిబ్బంది జయచంద్ర దివ్య సోమశేఖర్ రైతులు కలిసి పరిశీలించడం జరిగినది. వేరుశనగలు బెట్ట పరిస్థితు లు ఉన్న కారణంగా పొటాషియం నైట్రేట్‌ని లీటర్‌కి ఐదు గ్రాములు కలి పిపిచికారి చేయడం వల్ల బి ట్ట పరిస్థితి తట్టుకుంటుందని రై తులకు వివరించడం జరిగింది.

## అంతర్జాతీయ బాలికా దినోత్సవం




**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** గుత్తి స్వీపర్స్ కాలనీ సచివాలయంకి సంబంధించిన అంగన్వా డి సెంటర్లు బీసీ కాలనీ1,2ఎస్బి ఐ బ్యాక్ సైడ్ మరియు శివసాగర్ బ్యాక్ సైడ్ అంగన్వాడి సెంటర్లు అంతర్జాతీయ బాలిక దినోత్సవం మరియు గ్లోబల్ హ్యాండ్ వాష్ కి సంబంధించిన కార్యక్రమమును బీసీ కాలనీ అంగన్వాడి రెండవ సెంటర్ నందు ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో పాల్గొన్న కిశో ర బాలికలు,తల్లులు ఐసిడిఎస్ సూపెర్వైసోర్ రాజేశ్వరి,సచివాల య సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్లు మరియు మహి ళా పోలీస్ వై.రాణి అంగన్వాడీ టీచర్లు నాగమ్మ,అరుణ జ్యోతి, వీరదాక్షి,శాంతి ఏఎన్ఎం రాజేశ్వ రి ఆశ వర్కర్లు కళావతి,సరోజ, పాల్గొన్నారు.

## వెంకట శివుడికి జన్మదిన శుభాకాంక్షలు



**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్మిక సంక్షేమశాఖ అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్ 53వ జన్మదిన సందర్భంగా బుధవారం గుత్తి పట్టణంలోని ఆయన స్వగృహంలో పామిడి టిడిపి నాయకులు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. పామిడి మండలం యాదవ కులస్తుల నాయకులు ప్రత్యేకంగా పెద్ద ఎత్తున ఆయన స్వగృహములో కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెరమసాని రామాంజనేయులు, పెద్దిరెడ్డి ఈశ్వరయ్య ధర్మరాజు హరిప్రసాద్ మద్దిలేటి ఓబులయ్య రామాంజనేయులు తదితరుల నాయకత్వ ఆధ్వర్యంలో వందనాలు మంది యాదవ కులస్తులు పాల్గొన్నారు.

## జువాలజీ అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**కనేకల్, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** కనేకల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇంటర్మీడియట్ విద్యార్థులకు జువాలజీ బోధించేందుకు అర్హత కలిగిన ఎంఎస్‌సి (జువాలజీ) పట్టభద్రుల నుండి అతిథి అధ్యాపకుల (గెస్ట్ లెక్చరర్) నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఇ.ఆంజనేయులు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను 17 అక్టోబర్ 2025 సాయంత్రం 5.00 గంటల లోపు ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్యాలయంలో సమర్పించవలసిందిగా కోరారు. మరిన్ని వివరాల కోసం ఈ క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు. 7780405121, 9949237426.

# బెల్టు కిక్కు..!



**పట్నాలు, పల్లెలు అనే తేడా లేకుండా బెల్ట్‌షాపుల దందా జోరుగా సాగుతోంది...? పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి...? గ్రామాలు, పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయనీ నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధిపాలవుతున్నాయి.**

**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** మూతి కాడికి మద్యం పథకం ప్రభుత్వ పథకాలలో చోటు లేకున్నా బ్రహ్మాండంగా అమలవుతున్నది. బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరు మిరియాలు తాటికాయంత అన్నాడంట వెనకటికి ఒకడు. యూరియా వాడితే మీ భూములు చెడిపోతాయి అని సెలవిస్తున్న పాలకులు మద్యం తాగితే మనుషులు బాగుపడతారా.. ప్రజలకు నాణ్యమైన మద్యం అందిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. ఆరే మామ ఏక్ పెగ్ లా... అనే నీచ సంస్కృతికి దిగజార్చారు. ప్రతి రోజు నకిలీ మద్యం ఏరులై పారుతోంది. ఎక్కడ పడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు సర్వాంతర్యామి గా ప్రత్యక్షమవుతుంది. ఇందు కలదు అందు లేదని సందేహం వలదు ఎందెందు వెదికినా అందందు కలదు అన్న భావం తలెత్తుతుంది. నకిలీ మద్యం అమ్మే వారు అప్పుడు ఇప్పుడు అధికార పార్టీలో ఉంటారు. వారికి పార్టీలు కాదు ముఖ్యం తమ ధనార్జన ముఖ్యం. అది గాంధేయవాది అన్నాహజారే పార్టీ అయినా ఆయన శిష్యుడి పార్టీ అయినా లిక్కర్ సిండికేట్ లో మునిగి తేలడమే. తీరా దొరికిన తరువాత మేము సుద్దపూసలము మాకేమి తెలియదు అంతా వారే చేశారు. తెలంగాణ నకిలీ మద్యం కేసులో ఉన్న ఆంధ్ర నాయకులు కడిగిన ముత్యంలాగా అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నారు. అంత అయిపోయాక మేము కొత్త యాప్ తెస్తున్నాము నకిలీ మద్యాన్ని కట్టడి చేస్తాము దానికి బార్ కోడ్ రీడర్ ఉంటుంది, దాన్ని స్కాన్ చేస్తే లాట్ నంబర్ ఎప్పుడు ఎక్కడ తయారీ అయినది, డిస్టిలరీ సమాచారం వస్తుంది అని ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్నారు. శతకోటి దరిద్రులకు అనంతకోటి ఉపాయాలు. ఇళ్లల్లో బట్టీల్లో కుటీర పరిశ్రమలాగా విస్తరించిన సామ్రాజ్యాన్ని ఎవరు ఆపగలరు. మేజర్ గ్రామ పంచాయతీ మొదలుకొని మారుమూల కుగ్రామానికి కూడా బెల్ట్ షాప్ లో మద్యం విక్రయాలు మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది. వేళా పాల లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు ఎక్కడపడితే అక్కడ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. కూర్చున్న చోటికే మద్యం సరఫరా చేస్తున్నారు. గ్రామాల్లో చేను, తోట, కాలువ, వంకలు, దిబ్బలు మొదలుకొని వల్లకాటికి కూడా సప్లై చేస్తున్నారు. రెండు సంవత్సరాల్లో అమ్మకాలు విపరీతంగా పెరిగిపోయింది, నియంత్రణ గాలికి వదిలేశారు. గ్రామాల్లో బెల్ట్ బాజా, ఎటు చూసినా

### అడ్డూ అదుపు లేని మద్యం వ్యాపారం...!

### బెల్ట్ షాపులకు బ్రేక్ వేయలేరా..?



విచ్చలవిడిగా మద్యం విక్రయాలు, ఏపీలో లిక్కర్ బెల్ట్ షాపులు జోరు పెరిగింది. గ్రామాల్లో వీధి వీధికి బెల్ట్ షాపులు ఉన్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతుండగా లైసెన్స్ షాపుల యజమానులే ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కొత్త మద్యం పాలసీ చాలా పారదర్శకంగా తీసుకొచ్చి అమలు చేస్తున్నాం, లైసెన్స్ దుకాణ దారులు నిభందనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. బెల్డ్ షాపులు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు బెల్ట్ షాపులకు మద్యం విక్రయించే లిక్కర్ షాపులలకు రూ.5 లక్షలు జరిమానా విధిస్తాం అని, రెండోసారి నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దుచేస్తాం, మద్యం బెల్డ్ షాపుల గురించి స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్న మాటలివి. కానీ క్షేత్రస్థాయిలో ఏరులై పారుతున్న మద్యం అరికట్టే నాథుడే లేడు. క్షేత్ర స్థాయిలో పరిస్థితి వేరే లెవెల్ లో ఉంది. గ్రామాల్లో వీధి వీధికో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యాన్ని ఏరుల్కె పారిస్తున్నారు. మద్యం దుకాణాల నుంచి పెద్ద మొత్తంలో మద్యం తెచ్చి విడిగా విక్రయాలు యధేచ్ఛగా సాగిస్తున్నారు. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో అనధికారికంగా తెరిచిన మద్యం బెల్ట్ షాపులు పట్టపగలే యధేచ్ఛగా విక్రయాలు సాగిస్తున్నాయి. పైగా తాము పార్టీ కోసం పనిచేశామని, మమ్మల్ని ఎవడ్రా ఆపేది అన్న రీతిలో అమ్మకాలు చేస్తున్నారు. లిక్కర్ షాపుల కంటే బెల్ట్ షాపుల్లోనే భారీగా విక్రయాలు జరుగుతున్నాయని వైసీపీ సైతం ఆరోపిస్తోంది. ఆంధ్ర రాష్ట్రంలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. చాలా నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇంచార్జ్ గ్రామాల్లో కొంత మంది పేర్లు ప్రతిపాదించి బెల్టుషాపులు నిర్వహించుకోండి అని చెప్పారు. వీళ్లల్లో వీరికి పడక కొందరు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. బాగా విక్రయాలు జరిగే షాప్ లో వాటా చొప్పున వసూళ్ల పర్వం నడుస్తుంది . కొందరు ద్వితీయశ్రేణి నాయకులు అయితే వాటాల చొప్పున విడగొట్టి దానిలో కొంత పెర్సంటేజ్ కూడా తీసుకుంటున్నారని తెలుస్తోంది. సిండికేట్‌గా మారి బెల్ట్‌షాపులకు ప్రోత్సాహస్తున్నారు. ఏపీలో మొత్తం 3,396 మద్యం దుకాణాలకు లాటరీల ద్వారా లైసెన్స్‌లు ఇచ్చింది ప్రభుత్వం. లాటరీ ద్వారా జిల్లాల వారీగా లాటరీలు నిర్వహించి గెలిచిన వారికి లైసెన్స్‌లు ఇచ్చి నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. వీటితో పాటు ముఖ్యనగరాలైన విజయవాడ, విశాఖ, రాజమండ్రి, కాకినాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురాల్లో మొత్తం 12 ప్రీమియం స్టోర్లు ఏర్పాటుకు కూడా ఇదే తరహాలో అనుమతులు ఇచ్చింది. అయితే ఇప్పుడు చాలా దుకాణాలకు సంబంధించి సిండికేట్ గా ఏర్పడి లాటరీల్లో పాల్గన్నవారు ఇప్పుడు సిండికేట్‌గానే వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మండలాల వారీగా సిండికేట్లు మారి బెల్టుషాపులను పరోక్షంగా ప్రోత్సహించి విక్రయాలు జరుపుకుంటున్నారు. మారుమూల గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ కోసం వేలం పాటలు జరుగుతున్నాయని సమాచారం ఉంది. బాగా రద్దీగా సాగే బెల్ట్‌షాపుల నిర్వహణకోసం నెలకు రూ.50 వేలు వసూళ్లు నడుస్తున్నాయని కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక శాసనసభ్యుల కనుసన్నలలో జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఆరోపణలను ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు తిప్పి కొడుతున్నారు. నిజానికి బెల్ట్ షాపులున్నాయన్న సంగతి తమకే తెలియదు. తమ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన దానికి కట్టుబడి ఉంటామని, ఆయన ఆదేశాల్ని బేఖాతరు చేయమంటున్నారు.. ఎమ్మెల్యేలు పెర్సంటేజ్‌లు తీసుకుంటున్నారన్న ఆరోపణలను ఖండిస్తున్నారు. ఏరులై పారుతున్న మద్యాన్ని అరికట్టకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర అనర్థాలకు దారి తీసే ప్రమాదం ఉంది. మద్యం అమ్మకాలతో ప్రభుత్వ ఖజానా నింపాలని ఆలోచన అనర్థదాయకం అని అభిప్రాయపడ్డారు డా. ముచ్చుకోట. సురేష్ బాబు.

## అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు

### ఎమ్మెల్యే దగ్గుపాటి - కలెక్టర్ అధ్యక్షతన ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

### హాజరైన ఎంపీ అంబికా, కమిటీ సభ్యులు




**అనంతపురం, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో గతం కంటే సౌకర్యాలు మెరుగుపడ్డాయని రోగులకు మెరుగైన వైద్యం అందుతోందని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఛైర్మన్ గా ఉన్న కలెక్టర్ ఓ.ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కో ఛైర్మన్ హెూదాలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు, సూపరింటెండెంట్, డిఎంహెచ్వో, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ ఎమ్మెల్యే ఆరా తీశారు. ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించిన నిధుల గురించి చర్చించారు. మరోవైపు ఆసుపత్రిలో ఉన్న బెడ్స్ కంటే అడ్మిషన్ లో ఉండే పేషెంట్లు ఎక్కువగా ఉన్నారని వైద్యులు ఈ సమావేశంలో ప్రస్తావించారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని మెరుగు పరుస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఆసుపత్రిలో అధ్వాన్న పరిస్థితులు ఉండేవన్నారు. గత 10నెలల నుంచి ఈ పరిస్థితిలో మార్పు వచ్చిందని గతం కంటే ఆసుపత్రిలో పరిస్థితి మెరుగుపడిందన్నారు. ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయన్నారు. గత సమావేశంలో చర్చకు వచ్చిన సమస్యలు పరిష్కారమ య్యాయన్నారు. ప్రస్తుతం 15 కోట్ల రూపాయలతో పనులు కూడా జరుగుతున్నాయన్నారు. ఆసుపత్రిలో వైద్యులు ఇతర సిబ్బందిని త్వరలోనే నియామకాలు జరుగుతాయన్నారు. అవసరమైన ఎక్విప్మెంట్ కూడా ప్రభుత్వం నుంచి తీసుకొస్తామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించిన నిధుల గురించి కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, డిఎంహెచ్వో ఈ.బి. దేవి, ఆర్ఎంవో డాక్టర్ హేమలత, సభ్యులు కోణంకి గంగారం, విశాలా ఫెర్రర్, రవికాంత్ వెంకటరమణ, రత్నమయ్య, వైద్యులు, ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణానికి అనుగుణంగా

# వ్యవసాయంలో మార్పులు

### పైలెట్ ప్రాజెక్టుగా లక్కిరెడ్డిపల్లి, చిన్నమండెం మండలాలు ఎంపిక - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయంలో మార్పులు పైలెట్ ప్రాజెక్టుకు అన్నమయ్య జిల్లాలోని లక్కిరెడ్డిపల్లి, చిన్నమండెం మండలాలు ఎంపిక కావడం సంతోషకర మని, రైతులు వాతావరణ మార్పుల వల్ల కలిగే ప్రభావా లకు సన్నద్ధంగా ఉండి, ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులు మరియు రైతు లకు సూచించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్స్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం రెండు రోజుల జిల్లాస్థాయి వర్క్‌షాప్‌లో లో భాగంగా గ్రామీణ ప్రాం తాల్లో ప్రజల ఉపాధిమార్గాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇండియాలో ఒరిస్సా తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ మూడు రాష్ట్రాల్లో పైలెట్ ప్రోగ్రామ్ గా ఎంపిక కావడం అందులో రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా లోని వెనుకబడిన మండలాలుగా ఉన్న లక్కిరెడ్డిపల్లి, చిన్నమండెం ఎంపిక కావడం ఆనందించ దగ్గ విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రపంచవ్యాప్తంగా వాతావరణ అన్యూహ మార్పులు రావటం పెద్ద సమస్యగా మారిందని వర్షాలు పడే కాలంలో వర్షాలు తక్కువగా ఉండడం పంటలు పండే సమయంలో వర్షాలు రాకుండా ఆగిపోవడం అలాగే పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలతో పంట నష్టాలు జరగడం జరుగుతు న్నదని ఇలా వ్యవసాయ రంగం సైకిల్ పూర్తిగా దెబ్బతి నడం జరుగుతున్నదని అన్నారు. అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన సమయం లోని అనుభవాన్ని ప్రస్తావిస్తూ, "అకస్మాత్తుగా మారే వర్షపాతం వల్ల ఏ విధంగా పంటలు దెబ్బతింటాయో ప్రత్యక్షంగా చూశాను. అందుకే ఇలాంటి ప్రాజెక్టులు చాలా ఉపయోగ కరంగా ఉంటాయి," అని పేర్కొన్నారు. రైతులకు వాతా వరణ మార్పుల గురించి అవగాహన కల్పించి వ్యవసా యంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయ డమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలి పారు. ఈప్రాజెక్ట్‌కింద లక్కిరెడ్డిపల్లి మరియు చిన్నమండెం మండలాలను ఎంపిక చేసినట్లు తెలియజేశారు. ఆ మండలాలో రైతుల జీవనాధార కార్యకలాపాలు, పంట పద్ధతులు, వాతావరణ పరిస్థితులు మొదలైన అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రైతులు, అధికారులు కలిసి ఒక సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి, ఈ ప్రాజెక్ట్ ద్వారా గరిష్ట ప్రయోజనం పొందేలా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లా, మండల,గ్రామ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని ఎప్పటికీ అప్పుడు సమాచారాన్ని పంచుకొని ఏ విధంగా ఒక మంచి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి ఈ ప్రోగ్రాం నుంచి మన రైతు లందరూ ఏ విధంగా పొందగలుగుతారో అది యాక్షన్ ప్లాన్ తయారు చేసి ముందుకు వెళ్ళాలని ఈ ప్రోగ్రాం ఎక్కువ శాతం లబ్ధి చేసుకూర్చే విధానంగా పని చేయాలని సూచించారు. జాతీయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీ బాలాజీ త్రిపాటి మాట్లాడుతూ.. ఈ పథకం మన దేశంలోమూడు రాష్ట్రాలలో అమలు అవుతున్నదని ఆంధ్రప్రదేశ్ నందు అన్నమయ్య జిల్లా లోని చిన్నమండెం మరియు లక్కిరెడ్డిపల్లి మండలాలు 20 గ్రాములలో యందు రైతుల జీవన విధానం మార్పులకు దోహదమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి జి. శివ నారాయణ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా నందు వర్షా బావ పరిస్థితుల వలన రైతాంగం వరుస కరువులను చవిచూడాల్సిన పరిస్థితి వస్తుందని వీటిని ప్రత్యామ్నాయంగా ఈ యొక్క పథకం ద్వారా గ్రామస్థాయిలోని చిన్న సన్న కారు రైతులకు ఉపయోగపడే విధంగా రూపకల్పన చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ వ్యవసాయ రైతు సాధికార సంస్థ ప్రతినిధి సౌమ్య మాట్లాడుతూ ఈ పథకం నిర్వహించడానికి జిల్లా పకృతి వ్యవసాయ విభాగం నొడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని దీని ద్వారా ప్రకృతి పర్యావరణాన్ని కాపాడుతూ రైతుల జీవన విధానాలను మార్పు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి బి. వెంకట మోహన్ జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, జిల్లా పశుసంవర్ధక, పశుసంవర్ధక శాఖ అధికారులు, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి,జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారి సుస్మిత, జిల్లా నీటి యాజమాన్య సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మల్ రెడ్డి, అటవీ శాఖ జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారులు, ఎన్జీవోస్, మరియు ఎఫ్ పిఓ, ఎస్ హెచ్ జి గ్రూపు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసులు న్యాయం చేయకుంటే చావే గతి

- బాధితురాలు హిజ్రా స్వాతి



**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** మదనపల్లె పోలీసులు తనకు న్యాయం చేయకపోతే చావు తప్ప వేరే మార్గం లేదు. తన చావుకు స్థానిక చీకలగుట్టలో కాపురం ఉంటున్న డమరేశ్వర్, స్వర్ణలత లే.. డబ్బు, బంగారం, డాక్యు మెంట్లు తీసుకున్న మోసకారుల ఇంటి ముందు మంగళవారం సాయంత్రం నిరసన, ధర్నా చేసిన హిజ్రా స్వాతి ఆరోపించారు. బుధవారం ఆమె మదనపల్లె ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ.. తన తోడ బుట్టిన అక్క వెంకటలక్ష్మి తన ఇద్దరి ఆడ బిడ్డల కోసం కొన్నటు వంటి బంగారు ఆభరణాలు, రూ.45 లక్షల డబ్బు, తన ఇంటికి సంబంధించిన విలువైన రిజిస్టర్ పత్రాలను, తనకు మాయ మాటలు చెప్పి నమ్మించి తీసు కొన్నారని ఆరోపించింది. తిరిగి వాటిని ఇవ్వకుండా చంపేస్తామని బెదిరించడం, చిత్రహింసలకు గురి చేయడం వంటివి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై సిటిఎం రోడ్డులో చంపడానికి ప్రయత్నించారని, ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించు కోలేదని కంటతడి పెట్టారు. తనకు వెనక ముందు ఎవ్వరూ లేరని ఒంటరిగా ఉన్న తనను హత్య చేయాలని కుట్ర పన్నినట్లు తెలిపింది. తనకు పైన పేర్కొన్న వారితో పాటు, వారి బంధువులతో ప్రాణహాని ఉందని, పోలీసులకు పదే పదే చెబుతున్న న్యాయం జరగలేదని చెప్పారు. మీడియా ప్రతినిధులు తన సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి, దర్యాప్తు చేపట్టి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.






## ప్రభుత్వ సర్వజనాసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఆనంద్

### అవుట్, ఇన్ పేషంట్స్ విభాగాల్లో పరిశీలన - వైద్యసేవల గురించి ఆరా

**అనంతపురం వైద్యం, సూర్య వాస్తవం,అక్టోబర్ 15:** అనంతపురం ప్రధాన కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ వార్డులలో తిరుగుతూ అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో వారికి అందుతున్న వైద్యసేవల గురించి ఆరా తీశారు. తొలుత అవుట్ పేషంట్ ఇన్ పేషంట్ విభాగాలను తనిఖీ చేసి నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం క్యాజువాలిటీ వార్డులో వైద్య సేవలు, రోగులకు పడకల కేటాయింపు, ఇతరత్రా అంశాలపై సంబంధిత వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆర్థో మరియు అత్యవసర వైద్య చికిత్సల విభాగం వార్డులలో రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జ్వరాల సీజన్ కాబట్టి వైద్యులు ఇతర సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను తప్పులు లేకుండా నమోదు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది అన్ని పని వేళల్లో విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన దేయమన్నారు. ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వర్తిం చాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యాలు అన్ని వసతులు కల్పించాలన్నారు. ప్రధానంగా త్రాగునీటి వసతి, నిరంతర విద్యుత్ సౌకర్యం వాహనాల పార్కింగ్, రోగులకు మందుల పంపిణీ , అవసరమైన వైద్య పరీక్షలు చికిత్సల విషయంలో ఆయా విభాగాల వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ ఆర్. ఎం .ఓ గుజ్జల హేమలత, సూపరిటెండె%శీ%ట్ డా. సుబ్రహ్మణ్యం, డా. సతీష్ , డా. శ్రీనివాసులు పాల్గొన్నారు.





## గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే



**కనేకల్, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** కనేకల్ పట్టణంలో వెలుగు ఆఫీస్ నందు బుధవారం రోజున గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఆఫీస్ సిబ్బంది సీనియర్ ఆంజనేయులు మాట్లాడుతూ "చేతులు శుభ్రంగా కడుక్కోవడం ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యమైన అలవాటు. ముఖ్యంగా ఆహారం తినే ముందు, మరుగుదొడ్లకు వెళ్లిన తర్వాత, పిల్లలను తాకే ముందు సబ్బుతో చేతులు కడుక్కోవడం ద్వారా చాలా రకాల అంటురోగాలను నివారించవచ్చు" అన్నారు.అలాగే గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల తల్లిదండ్రులు ఈ అలవాటును రోజువారీ జీవితంలో పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఆఫీస్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు భారతరత్న, మాజీ రాష్ట్రపతి, "మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా" డాక్టర్ ఏ. పి. జె. అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్రీ జి. మనోజ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, పట్టుదల, కష్టపడి పనిచేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని" పేర్కొన్నారు. అబ్దుల్ కలాం గారి జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణాత్మకమని, ఆయన చూపిన మార్గంలో నడవాలని విద్యార్థులకు సూచించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, "డాక్టర్ కలాం సాధారణ కుటుంబంలో పుట్టి అత్యు న్నత పదవిని అధిరోహించడం ఆయన జీవితంలోని గొప్పసందేశం" అన్నారు. మాన వతా విలువలు, కృషి, శ్రమపట్ల విశ్వాసం కలాం గారి వ్యక్తిత్వంలో ప్రతిబింబించాయని పేర్కొన్నారు. భారతదేశాన్ని శాస్త్రసాంకేతిక రంగంలో కొత్త దిశగా తీసుకువెళ్లిన గొప్ప శాస్త్రవేత్త అని, విద్యార్థులు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ, "అబ్దుల్ కలాం గారిలా కలలు కనడం, వాటిని సాధించడానికి కృషి చేయడం ప్రతి విద్యార్థి ధ్యేయం కావాలి" అని చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ, "ఓటమి అనేది గెలుపు వైపు నడిపించే మొదటి అడుగు. ప్రయత్నం ఆపకపోతే గెలుపుఖాయం" అని విద్యార్థు లను ప్రేరేపించారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కళాశాలలో వివిధ పోటీలను నిర్వహించి, విజేతలకు మెడల్స్ మరియు సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. అనంతరం ముఖ్య అతిథిని సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె. రెడ్డయ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## బూదిలిలో సూపర్ జీఎస్టీ




పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 15: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సూపర్ జి ఎస్ టి– సూపర్ సేవింగ్స్ డోర్ టూ డోర్ కార్యక్రమం బుధవారం టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో గోరంట్ల మండలం లోని బూదిలి గ్రామంలో డోర్ టూ డోర్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు, ప్రతి ఒక్కరూ జీఎస్టీనీ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. అనంతరం బూదిలి గ్రామం నందు ఓవర్ హెడ్ నీటి ట్యాంక్ నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, మండల నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ మాజీ సర్పంచ్ నరేష్ కుమార్,ఎంపిడిఓ కమలా బాయి, ఎంపీటీసీ మంజునాథ్ గౌడ్, నటరాజ్, రవి, బ్రహ్మచారి, డైరెక్టర్ రవినాయక్, సోమశేఖర్‌తోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన యంగ్ ప్రొఫెషనల్స్



**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ను జిల్లా యంగ్ ప్రొఫిషనల్స్ బుధవారం నాడు కలెక్టర్ కార్యాలయంలోని ఆయన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల అభివృద్ధి, పి4 కార్యక్రమాల గురించి ప్రొఫెషనల్స్ కలెక్టర్ కు వివరించారు. పి4 సచివాలయ అధికారులతో సమన్వయం చేసుకొని నియోజకవర్గ పరిధిలో అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ యంగ్ ప్రొఫెషనల్స్ కు సూచించారు.

## చేతుల శుభ్రతే ఆరోగ్యానికి భద్రత

- డిప్యూటీ హెచ్ఈఓ మహమ్మద్ రఫీ



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** చేతుల శుభ్రతే ఆరోగ్యానికి భద్రత అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. బుధవారం 15/10/25వ తేదీ ప్రపంచ చేతుల శుభ్రత దినోత్సవము ను చింతపర్తి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇంచార్జి హెచ్. ఎమ్ మునిరాజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు చేతులు శుభ్రత పాటించే చిన్న అలవాటు మనకు, మన కుటుంబానికి పెద్ద రక్షణ అన్నారు. శుభ్రతే ఆరోగ్యం, ఆరోగ్యమే ఆనందం. చేతుల శుభ్రంగా కడుగు కూవడం వల్ల టైఫాయిడ్, నులిపురుగుల ఇన్ఫెక్షన్, కామెర్లు, అతిసార, బంక విరోచనాలు, పోలియో, కలరా, రక్తహీనత మరియు శ్వాసకోస జబ్బులు ఐన కరోనా, టి. బి, లెప్రసి వంటి జబ్బులు నుండి రక్షణ పొందవచ్చు. అంతేకాక సారీరక, మానసిక పెరుగుదల, అభివృద్ధి బాగా ఉంటుంది.ముక్యంగా చేతుల శుభ్రత కొన్ని ముఖ్యమైన సందర్బలలో పాటించాలి అవి భోజనానికి ముందు, మల విసర్జన తరువాత, పొలం పనులు చేసిన అనంతరం, పిల్లలు మట్టిలో ఆడుకున్న తరువాత, తల్లులు వంట చేయడానికి ముందు, వడ్డించే ముందు, చిన్న పిల్లలకు మలం కడిగిన తరువాత, మంచం పైన పరిమితం ఐన వారికి సేవ చేసిన అనంతరం, ఆవులు, జీవాల దగ్గర మల, మూత్రములు శుభ్రం చేసిన తర్వాత తప్పనిసరిగా నిర్దేశించిన పద్ధతిలో అనగా ఆరు దశలలో చేతులు శుభ్రంగా సబ్బు లేదా హ్యాండ్ వాష్ లిక్విడ్ వంటివి ఉపయోగించి 20సెకన్స్ పాటు చేతులు శుభ్రం చేసుకోవాలని అన్నారు. అనంతరం చేతుల శుభ్రత లోని ఆరు దశలను చేసి చూపించి విద్యార్థులు దగ్గర చేయించడం జరిగింది.ఇలా చెతుల శుభ్రత పాటించడం వల్ల 60%వ్యాధుల భారి నుండి రక్షణ పొందవచ్చు. ముక్యంగా బాక్టీరియా, వైరస్, పరాన్నాజీవులు వంటి వాటి ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు చాలా వరకు నివారణ చేయచ్చు. ముక్యంగా పిల్లలలో రక్తహీనత ను నివారణ చేయచ్చు. పలితంగా పిల్లలలో సారీరక, మానసిక పెరుగుదల అభివృద్ధి చెంది మెదడు పరిణతి చెంది ఐ. క్యూ విలువలు పెరిగి ఆక్టివ్ గా ఉంటారు. చదువు, ఆట, పాటల పట్ల ఆసక్తి ఉంటుంది. పెద్దలు కూడా ఈ చేతుల శుభ్రత పాటించడం వల్ల కుటుంబం అంతా ఆరోగ్యముగా ఉంటారు. ఈ కార్యక్రమం లో సి. హెచ్. ఓ. అరుణ, పర్యవేక్షకులు భానుబి, ఏ. ఎన్. ఎమ్. హృదఈశ్వరి, ఆశాకార్యకర్తలు రమణమ్మ, స్వరూప, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాలకు అనుమతులు తప్పనిసరి




**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** టపాసుల దుకాణాలకు అనుమతులు తప్పనిసరి అని డిఎస్పి మహేంద్ర తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో రెండు దుకాణాలకు మాత్రమే పెర్మనెంట్ లైసెన్సులు ఉన్నాయని, మిగతావన్నీ తాత్కాలికమైనవే అన్నారు. ఇప్పటికే 20 దుకాణాలకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వారి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో లైసెన్సులు మంజూరు చేస్తానన్నారు. నిర్వాహకులు నిబంధనలకు అనుగుణంగా దుకాణాలను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని డిఎస్పి తెలిపారు. అంతేకాకుండా ఎవరైనా లైసెన్సులకు దరఖాస్తులు చేసుకోకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని, అలాంటి దుకాణాలను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల కాలంలో హంద్రీనీవా కాలువలో కొంతమంది ఈతలకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అది నిషేధిత ప్రాంతమని తెలిపారు. హంద్రీనీవా కాలవల్లోకి ఈతలకు వెళ్లడం, చుట్టూ పరిసర ప్రాంతాలలో మద్యపానం సేవించడం నిషేదమన్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టి నిభందనలను అతిక్రమించిన వారిని గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని మదనపల్లెలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు ఇప్పటికే ట్రాఫిక్ పోలీసులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఎక్కడెక్కడ అయితే ట్రాఫిక్ స్థంబిస్తుందో ఆ ప్రదేశాలను గుర్తించి అహనాలను దారి మళ్లించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. ప్రజలందరూ పోలీసులు పెట్టిన నియమ నిబంధనలకు అనుసరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని కోరారు.

### కడప-రాయచోటి-మదనపల్లె-బెంగళూరు రైల్వేలైన్‌కు

# నిధులు మంజూరు చేయాలి

**వైద్య కళాశాలల నిర్మాణానికి పిపిపి విధానాన్ని విరమించుకోవాలి - ప్రజా సమస్యలపై రాయలసీమ ప్రాంత ప్రజాప్రతినిధులు**

**ప్రధాన మంత్రి దృష్టికి తీసుకెళ్లాలి కర్నూలు బహిరంగ సభలోరాయలసీమ సమస్యలపై, అభివృద్ధిపై మోడీ స్పష్టత ఇవ్వాలి**

**రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్**

**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** కడప నుంచి వయా రాయచోటి,మదనపల్లెల మీదుగా బెంగుళూరు రైల్వే లైన్ కు నిధులు మంజూరు చేసి కరువు కాటకాలతో అల్లాడుతున్న రాజకీయ నిర్లక్ష్యానికి గురియైన రాయలసీమ అభివృద్ధికి దోహద పడాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి బుధవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.రాయలసీమ ప్రాంతంలోని ఆదోని ,మదనపల్లె, మార్కాపురం ప్రభుత్వ వైద్య కళాశాలను జివో ఆర్టీ నెంబర్ 590 ద్వారా ప్రైవేటు( పిపిపి)పరం చేసే ప్రయత్నాలను తక్షణం విరమించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోని ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్ళి ఒత్తిడి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం 16 న కర్నూలులో జరిగే బహిరంగ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాయలసీమ సమస్యలపై, అభివృద్ధిపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాయలసీమకు తీరని ద్రోహం చేశారని, రాయలసీమకు నవ మోసాలు చేశారని ఏర్పడిన ఆరోపణలు నిజం కాదని చెప్పడానికి కనీసం కర్నూలు బహిరంగ సభలోనైనా రాయలసీమ సమస్యలపై వారు సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. 1937 నాటి శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టులో ఒకదానిని సీమలో ఏర్పాటు చేయాలని, కానీ మోడీ, చంద్రబాబు పాలనలో ఆ రెండింటిలో ఒకటి కూడా సీమలో ఏర్పాటు చేయకుండా రాయలసీమకు తీరని, శాశ్వత అన్యాయం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంతో పాటు రాయలసీమకు ప్రత్యేకహోదా సంజీవని లాంటిదని, అది హక్కు అని, భిక్ష కాదు అని అయినప్పటికీ 11 సంవత్సరా లుగా ప్రత్యేక హోదా అమలకు నోచుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సెక్షన్ 46 సటీ సెక్షన్ 3 ప్రకారంగా రాయలసీమ, ఉత్తరాంధ్రకు కేంద్ర ప్రభుత్వం బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వాలని కోరారు.ఆ నిధులు ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం రాయలసీమకు అన్యాయం చేసిందని ,ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో 13 షెడ్యూల్లో కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం సమీకృత ఉక్కు కర్మాగారం నిర్మించాలని డిమాండ్ చేశారు. 11 సంవత్సరాలకు పైన అతి గతి లేదని, విభజన చట్టం 18వ షెడ్యూల్ ప్రకారం దుగరాజపట్నంలో మేజర్ ఓడరేవు కేంద్ర ప్రభుత్వం నిర్మించాలని,11 సంవత్సరాలైనా ఆ ఊసే లేదని ఆందోళన వ్యక్తం చేశారు.రాయలసీమ సమగ్రా భివృద్ధిని దృష్టిలో పెట్టుకొని గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2008 సంవత్సరంలో కడప, రాయచోటి, మదనపల్లి బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గాన్ని మంజూరు చేసి కొంత వరకు పూర్తి చేసిందని. మోడీ ప్రభుత్వం ఆ రైలు మార్గాన్ని రద్దు చేసిందని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రాయలసీమలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు శ్రీ కాళహస్తి దగ్గర మన్నవరం విద్యుత్ పరికరాల ప్రాజెక్టును గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని,మోడీ ప్రభుత్వం దీన్ని రద్దు చేసిందని తెలిపారు. కృష్ణానది యాజమాన్యబోర్డు కార్యాలయాన్ని రాయలసీమలో కాకుండా విజయవాడలో ఏర్పాటు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం కృష్ణా బోర్డుకు లేఖ రాయడం దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు.రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులు హంద్రీ - నీవా, ఝురికోన ప్రాజెక్టు సాగు నీటి కాలువలు, తెలుగు గంగ, గాలేరు-నగిరి, వెలుగొండ లాంటి ప్రాజెక్టులు నిధులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయాయని తెలిపారు.రాయలసీమ అభివృద్ధి కాంక్షించే పార్టీలు అధికారంలోకి వచ్చి ఉంటే పై సమస్య లన్నీ ఎప్పుడో పరిష్కారం అయి ఉండేవని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈనెల 16వ తేదీన రాయలసీమ లోని కర్నూలులో భారీ బహిరంగ సభ నిర్వహించే నైతిక హక్కు ప్రధాన మంత్రి మోడీకి గానీ,ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు గాని ఉందని నిరూపించుకోవాలని విశ్వనాథరెడ్డి డిమాండ్ చేశారు. రాయలసీ మ పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే 16వ తేదీ బహిరంగ సభలో పై అంశాలపై ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుస్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఋషికొండ ప్యాలెస్‌ను పర్యాటకుల కోసం వినియోగించాలి

**ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖకు తమ అభిప్రాయాలను తెలియజేస్తున్న ఏపీ ప్రజలు**

**ఏపీ టూరిజం అథారిటీ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ షురూ**

**చిత్తూరు జిల్లా ప్రతినిధి, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** విశాఖ సాగర తీరంలో ఋషికొండపై గత వైసిపి ప్రభుత్వం 450 కోట్లతో నిర్మించిన ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న విషయమై ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవాలని భావిస్తోంది. ఇందుకోసం ఏపీ టూరిజం అత్తారింటికి చర్యలు తీసుకుంది. ముఖ్యంగా విశాఖ అందాలకు ఆంధ్రులే కాదు దేశంలోని ప్రతి రాష్ట్రం నుంచి వచ్చే పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభూతినిచ్చేందుకు ఈ యొక్క ప్యాలెస్‌ను తీర్చిదిద్దాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వం కూడా ఇదే సదాశయంతో ఉంది. ముఖ్యంగా విశాఖలో పర్యాటక ప్రదేశాలన్నీ చూసి చివరగా సేదతీరేందుకు పర్యాటకులు ఋషికొండ ప్యాలెస్ ను సందర్శించే విధంగా ఏపీ టూరిజం శాఖ, మరియు ఏపీ టూరిజం అథారిటీ వారు చర్యలు తీసుకునేలా ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ముఖ్యంగా ఒక్క రోజులో పర్యాటకులు తమ పర్యటనను ముగించుకొని వెళ్లిపోయేలా కాకుండా ప్యాలెస్ ను సందర్శించి అక్కడి అందాలను తిలకించి అక్కడే బస చేసే విధంగా పర్యాటక శాఖ అధికారులు దృష్టి సారించాలని జనం కూడా కోరుకుంటున్నారు. ఉదాహరణకు గతంలో ఏపీ టూరిజం ఆధ్వర్యంలో పున్నమి(హరిత) రెస్టారెంట్లు



తెదేపా ప్రభుత్వంలో ఏర్పాటు చేసి పర్యాటక శాఖను ఆదాయ మార్గంలో నడిపింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు విశాఖ వద్ద ఋషికొండపై 450 కోట్లతో నిర్మించిన ప్యాలెస్ ను సందర్శించి అక్కడే బస ఉండేలా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపైన ఇతర రాష్ట్రాలలో పర్యాటకులు ఏ విధంగా తమ విహారయాత్రలలో పర్యటనను ఆహ్లాదకరంగా సంతోషంగా ముగించుకుంటారో ఏపీ టూరిజం శాఖ అధికారులు అధ్యయనం చేయాలని కోరుకుంటున్నారు. సరసమైన ధరలతో బోర్డింగ్, లాడ్జింగ్, తోపాటు నాణ్యమైన భోజన ఏర్పాట్లను కూడా ఏర్పాటు చేస్తే పర్యాటకులు ఆనందిస్తారని భావిస్తున్నారు. అందుకు ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలతో పాటు, ఒక సిటిజన్ చార్టర్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనికోసం ప్రభుత్వం మంత్రివర్గం తో చర్చించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి ఒక జీవోను విడుదల చేయాలని కోరుతున్నారు. ఋషికొండ ప్యాలెస్ లో ఉన్నటువంటి సదుపాయాలను, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు తెలిసేలా ప్రభుత్వమే చొరవ తీసుకుని ప్రకటన ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇప్పటివరకు దీనిపైన ప్రభుత్వం కానీ ఏపీ టూరిజం శాఖ గాని ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు అనుకుంటున్న నేపథ్యంలో ఆ అపప్రద ప్రభుత్వంపై పడకుండా సాధ్యమైనంత త్వరగా దీనిపై కూటమి ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ప్రణాళిక తయారుచేసి ప్రజలకు అందుబాటులో ఋషికొండ ప్యాలెస్‌ను తీసుకొస్తుందని జనం భావిస్తున్నారు. దానిపై ఖర్చుపెట్టిన 450 కోట్లు పర్యాటక రూపంలో తిరిగి ప్రభుత్వ ఖజానాకు చేరేలా చర్యలు తీసుకోవాలని, తమ సలహాలను, సూచనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళాలని జనం కోరుతున్నారు. అయితే ఏపీ టూరిజం శాఖ దీనిపైన ఇప్పటికే ప్రజాభిప్రాయ సేకరణ మొదలుపెట్టి వారం లోపల ప్రజాభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి ఋషికొండ ప్యాలెస్ ఎలా వినియోగించాలి అనేదానిపై ఒక స్పష్టత ఇచ్చేందుకు సంసిద్ధమైంది. దీనికోసం %తీబంస్త్రఱనెశీఅఋఝఋజూ఼ఎ.అఅ% అనే ఈ మెయిల్ ఐడికి ప్రజలు తమ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను, పంపాలని కోరింది.

# మహిళ ఆత్మహత్యాయత్నం

- మగ్గాల యజమాని టార్చర్ తాళలేక పోవడమే కారణం
- ఆరేళ్ళ క్రితం రూ.1.60లక్షలు ఇచ్చి, కష్టార్జితాన్ని అప్పులకే జమ
- దంపతులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్న యజమాని

**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం లోని కురబలకోట మండలంలో బుధవారం రాత్రి అమానుష ఘటన వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా, రాయచోటి మండలం, పెద్ద కోడివాండ్లపల్లి కి చెందిన దంపతులు ఆర్. రాజశేఖర్, నాగవేణి(32) లు మగ్గాలు నేసి జీవనం సాగించాలని ఆరేళ్ల క్రితం కురబలకోట మండలంలోని చేనేత నగర కు వచ్చారు. అక్కడ ఉన్న జి లోకేశ్వర్ రెడ్డి దగ్గర ఆరేళ్ల క్రితం 1,60,000 మగ్గాలు నేస్తామని అడ్వాన్సుగా తీసుకున్నట్లు తెలిపారు. ఆరేళ్లుగా దంపతులు ఇద్దరు లోకేశ్వర్ రెడ్డి మగ్గాలు నేస్తూ వారం వారం 10,000 చెల్లిస్తున్నా ఆరేళు ్లగా అసలు 1,60,000 తీరలేదని దంపతులు ఆరోపించారు. ఇదిలా ఉంటే తీసుకున్న అప్పు తీరని



బయటకు వెళ్లి పనులు చేసుకోవడానికి వీలు కాదని నిర్బంధించాడని ఆరోపించారు. ఇవే కాకుండా తమ పేరుతో చీటీలు నడుపుతూ వాటికి జమ వేసుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వారం వారం 10000 తిరగడుతున్న అసలు ఆరేళ్లుగా తీరలేదని కన్నీటి పర్యంతం అయ్యారు. ఇంటికి బాడుగలు కట్టుకోలేక పిల్లల్ని చదివించలేక పస్తులతో కాలయాపన గడపాల్చి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నరకయాతన పడలేక వేరేనరకయాతన పడలేక వేరే చోట పనిచేస్తామని బ్రతిమలాడిన బయటకు పంపనని వేధిస్తున్నట్లు చెప్పారు. కన్న బిడ్డలను వస్తువులతో చూడలేక, అర్థాకలితో జీవనం సాగిస్తున్న తమకు చావే శరణ్యమని తాను వింటున్న ఇంటిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు ఎక్కించినట్లు నాగవేణి తెలిపింది. తమను మగ్గాల యజమాని లోకేశ్వర్ రెడ్డి చరణ్ నుంచి విముక్తిని కల్పించి కాపాడాలని ప్రాధేయపడుతోంది.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



# సహకార సంఘంలో రైతుకు 9 లక్షల కుచ్చుటోపీ

## లోనుకు జమ చేయకుండా స్వాహా చేసిన కోడూరు సీఈవో నరేంద్ర కుమార్

## భూమిని విక్రయించడంతో బయట పడ్డ అక్రమాలు

**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల ఏడిసిసి బ్యాంకు పరిధిలోని కోడూరు సహకార సంఘం లో రైతు చెల్లించిన రూ. 9 లక్షల రూపాయల క్రాప్ లోన్ మొత్తంను సి ఈ ఓ బి నరేంద్ర కుమార్ లోనూ ఖాతాకు జమ చేయకుండా సొంత అవసరాలకు స్వాహా చేసిన సంఘటన చోటుచేసుకుంది, సదరు బాధిత రైతు చిలమత్తూరు మండలం కనిశెట్టి పల్లి గ్రామానికి చెందిన బి.వెంకటప్ప కుమారుడు బి గోవింద రెడ్డి భూమిని విక్రయించడంతో రిజిస్ట్రేషన్ చేయించడానికి చిలమత్తూరు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్ళి చూడగా ఇంకా కోడూరు సహకార సంఘంలో లోను పెండింగ్ లో ఉన్న విషయం బయటపడటంతో రైతువెంటనే సహకారసంఘం చైర్‌పర్సన్ నాగార్జున మరియు సీపీఐ, సీఐ టీయూ నాయకుల దృష్టికి తీసుకెళ్లగా వారు బ్యాంక్ వద్దకు చేరుకొని సి ఈ ఓ ను ప్రశ్నించగా వెంటనే బిత్తర పోయిన నరేంద్ర కుమార్ వెంటనే రైతు లోన్ ఖాతాకు 4 లక్షలు జమ చేసి అక్కడనుండి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి జారుకున్నాడు, దీంతో నేను 2017 లో 3 లక్షలు క్రాప్ లోన్ తీసుకున్నన్నారు, అయితే 9 లక్షలు అసలు వడ్డీ రావడం తో నేను 9 లక్షలు



చెల్లించానని నకిలీ రసీదులు ఇచ్చి నాకు సి ఈ ఓ మోసం చేశాడని ఫిర్యాదు చేశాడన్నారు, రైతు వద్ద తొమ్మిది లక్షల రూపాయలు కట్టించుకొని.. రసీదు ఇచ్చి డబ్బును బ్యాంకుకు చెల్లించకుండా..ఆ డబ్బును తన స్వప్రయోజనాలకు వాడుకొని,ఈ విషయం తెలుసుకున్న రైతు అదే మూడు ఎకరాల పొలంలో ఉన్న 50 సెంట్లు భూమిని వేరే వారికి అమ్మి వారు ఇచ్చిన డబ్బులు తొమ్మిది లక్షల రూపాయలు బ్యాంకు సిబ్బంది అయినా సీఈవో నరేంద్ర కుమార్ కు 9 లక్షల రూపాయలు చెల్లించి. సీఈవో నరేంద్ర కుమార్ బ్యాంకు సంతకాలతో కుడి న ఉన్న స్లిప్పును రైతుకు పొందడం జరిగింది. రైతు గోవిందరెడ్డి తన పొలాన్ని వేరే వారికి రిజిస్ట్రేషన్ చేయడానికి వెళ్లగా అక్కడ నాలుగు నెలల తరువాత కూడా ఇంకా సొసైటీ బ్యాంకులో మీ భూమి తనకాలో ఉంది అని చెప్పడంతో రైతు కంగుతిన్నాడు. సీఈవో నరేంద్ర కుమార్ ను అడిగితే అదిగో చేస్తాను... ఇదిగో చేస్తాను అంటూ తప్పించుకు తిరుగు తున్నాడు. అందువలన సిపిఎం నాయకులను పిలుచుకొని గోరంట్ల సొసైటీ బ్యాంకుకు వచ్చి మేనేజర్ ను వివరణ అడిగారు. బ్యాంకు వారు మీ అప్ప మొత్తం ఇంకా బ్యాంకుకు చెల్లించలేదని చెల్లించిన వెంటనే ఆన్లైన్ నుంచి తొలగిస్తామని రైతుకు సమాచారం ఇచ్చారు. రైతు నేను నాలుగు నెలల క్రితమే మొత్తం లోన్ చెల్లించిన సీఈవో నరేంద్ర కుమార్ తమతో మోసం చేశాడని ఇలా మోసం చేసిన అతన్ని ఉద్యోగం నుంచి తొలగించాలని నాకు న్యాయం చేయాలని రైతు కోరారు. బ్యాంకు మేనేజర్ వెంకట చలం ను వివరణ కోరగా నేను ఈరోజే ఇంకా చార్జ్ తీసుకున్నానని జరిగిన మాట వాస్తవమేనని సమాధానం ఇచ్చారు, అదేవిధంగా పూర్తి వివరాలు తెలుసుకొని శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు.

# సూర్య వాస్తవం పత్రికకు మా ధన్యవాదాలు

## సూర్య వాస్తవం వార్తకు వెంటనే స్పందన - తల్లంపాడులో పారిశుధ్య పనులు ప్రారంభం

## ఫీవర్ సర్వే, బ్లీచింగ్, క్లోరినేషన్ కార్యక్రమాలతో గ్రామం మార్మోగింది

**దొరవారిసత్రం, సూర్య వాస్తవం అక్టోబర్ 15:** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలోని తల్లంపాడు, మోదుగుల పాలెం గ్రామాల్లో పారిశుధ్యంపై సూర్య వాస్తవం మంగళవారం వెలువరించిన "తల్లంపాడులో పారిశుధ్యం అస్తవ్యస్తం!" అనే వార్తకు అధికారులు వెంటనే స్పందించారు. బుధవారం ఉదయం నుంచే పంచాయతీ కార్యదర్శి అరుణ్, సర్పంచ్ వీణ, వైద్య సిబ్బంది కలిసి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధులు, మురికిగుంటలు, చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను శుభ్రపరిచారు. అనంతరం లిలిబ్లీచింగ్ పొడి చల్లి, క్లోరినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి లిఫీవర్ సర్వేలి నిర్వహించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ, చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకూడదని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని సూచించారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని,





స్వచ్ఛందంగా లిపేడ దిబ్బలు, లిలిచెత్త కుప్పలను తొలగించారులి. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ, "ప్రజల సహకారంతో గ్రామాన్ని పూర్తిగా శుభ్రపరిచే దిశగా చర్యలు కొనసాగిస్తాం" అన్నారు. సర్పంచ్ వీణ మాట్లాడుతూ, "సూర్య వాస్తవం పత్రిక వార్త వల్ల మా గ్రామ సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇలాంటి శుభ్రతా కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తాం" అని తెలిపారు. గ్రామ ప్రజలు సూర్య వాస్తవం పత్రికకు ధన్యవాదాలు తెలుపుతూ, "మా సమస్యను సమయానికి ప్రస్తావించి అధికారులు స్పందించేలా చేసినందుకు ఎంతో సంతోషం" అన్నారు.

# దేశాన్ని అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తున్న ప్రధాని మోడీ: బీజేపీ





**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** దేశాన్ని ఆర్థికంగా సామాజికంగా, భద్రతపరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు దేశాన్ని పరుగులు పెట్టిస్తున్నాడని రాష్ట్ర నాయకులు చంద్రమౌళి పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ కార్యశాల జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ అధ్యక్షతన పుట్టపర్తి బిజెపి కార్యాలయంలో బుధవారం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు చంద్రమౌళి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని రంగాల్లో ఆత్మ నిర్భరత స్వయం సమృద్ధి యొక్క అవశ్యకతను తెలియజేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన ఆత్మనిర్భరత స్వయం సమృద్ధి భారత్ పిలుపు నలుదిక్కుల ఉండాలని దేశంలో ప్రముఖ పర్యాటక ప్రాంతాల సందర్శించడం దేశంలోని ప్రకృతి సుందరమైన ప్రాంతాల్లో వివాహాలు జరుపుకోవడం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుచ్చిన ఓకల్ ఫర్ లోకల్ లాటి నినాదాలు దేశవ్యాప్తంగా ప్రజల దృష్టి ఆకర్షిస్తున్నాయని నేటి విధానాల రూపకల్ప న లోనూ ,ఆర్థిక రంగంలో కూడా ఆత్మనిర్భర భారత్ ఒక ప్రధాన అంశంగా మారిందని తెలియజేశారు, బిజెపి జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష నడ్డా సూచనలు మనకు ఆత్మ నిర్భర భారత్ సంకల్ప అభియాన్ ద్వారా ఈ ఆత్మ నిర్భరత సందేశాన్ని దేశంలోనే ప్రతి పౌరుడికి చేర్చాలని స్వదేశీ ఉత్పత్తుల వినియోగం స్వదేశీ జీవన విలువలు పాటించే సంకల్పం తీసుకురావడానికి ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని. ఈ అభియాన్ కార్యక్రమం సెప్టెంబర్ 25 పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నుండి డిసెంబర్ 25 భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వరకు ప్రతి గ్రామ గ్రామాన నిర్వహించాలని తెలియజేశారు, ఇందులో వివిధ ప్రభుత్వ శాఖలు స్థానిక సంస్థలు పారిశ్రామిక వ్యాపార సంస్థలు వాణిజ్య మరియు సామాజిక సంస్థలు ధార్మిక, సాంస్కృతిక సంస్థలు యువకులు, మహిళా సంఘాలు సెలబ్రిటీలు, ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొనేలా ప్రతి మండలాల అధ్యక్షులు మండల స్థాయిలో దశలవారీగా నిర్వహించాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు హరికృష్ణ గౌడ్, అమర దేవేంద్ర, సాకే ఓబులేష్, జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు సునీల్ వైట్ల రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి డోలా రాజరెడ్డి, కుసుమా జయరాం, సోషల్ మీడియా కోకన్వీనర్ మేదర శ్రీనివాసులు, ఐటీ సెల్ కన్వీనర్ భాస్కర్, ఉపాధ్యక్షులు ముంతాజ్, గిరిజమ్మ, రామ్మోహన్, సీనియర్ నాయకులు కత్తి రాజారెడ్డి, బాలగంగాధర్ బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ బెస్త మనోహర్ పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు నారాయణ లక్ష్మీనారాయణ, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టు టూ వకీల్ సాబ్...!

- బార్ అసోసియేషన్ సభ్యత్వం తీసుకున్న యువ న్యాయవాది
- గతంలో రిపోర్టర్‌గా పనిచేసిన బి.శ్రీనివాసులు యాదవ్



**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 15 :** కొన్ని సంవత్సరాలగ సీమ రత్నం దినపత్రికలో సబ్ ఎడిటర్ గా పనిచేస్తూ ఒకవైపు "లా" విద్యను కొనసాగించి బార్ అసోసియేషన్ సభ్యత్వం పొందిన యువ న్యాయవాది పత్తికొండ మండల పరిధిలోని చక్కరాళ్ల గ్రామానికి చెందిన బి.శ్రీనివాస్ యాదవ్ జూనియర్ న్యాయవాదిగా పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.మధు బాబు సీనియర్ న్యాయవాదుల సమక్షంలో నూతనంగా సభ్యత్వం స్వీకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ న్యాయవాదులు సామాజిక బాధ్యతను గుర్తించి గౌరవప్రదమైన న్యాయవాద వృత్తిలో రాణించాలని అన్నారు.ఆనంతరం ఏపీయూడబ్ల్యూజే నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎన్.కృష్ణయ్య,సీనియర్ న్యాయవాదులు నాగేష్, మహేషు, ప్రసాద్, నాగరాజు యాదవ్, శ్రీనివాసులు, నరసింహయ్య, నాగ లక్ష్మయ్య, సుధాకృష్ణ, వెంకటేశ్వర్లు, రవికుమార్, భాస్కర్, నరసింహులు, హరికృష్ణ, ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ నాయకులు ఎం.సాల్ రంగడు. ఎం.రంగన్న, ఎ.నాగరాజు, వి.హనుమంతు, ఓబులేసు, రమేష్, షఫీ, సీమరత్నం ఎడిటర్ జి.రామాంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ నాయకులు



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** గోరంట్ల పట్టణం లోని 4వ వార్డులో కాపురం ఉంటున్న ఏ టి ఎస్ చాంద్ బాషా కుమారుడు హుదా ఇబ్రహీం నూతన వధూవరులను గోరంట్ల టీడీపీ నాయకులు ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు, మైనార్టీ నాయకులు షేక్ అజ్మతుల్లా, డైరెక్టర్ నబీరసూల్, మైనార్టీ నాయకులు ఉస్మాన్ ఖాన్,డీపీ సలీమ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ ప్రాంగణంలో ఏసీబీ దాడులు

- ఏసీబీ అధికారుల వలకు చిక్కిన సీనియర్ ఆడిటర్ లక్ష్మీనారాయణ, అటెండర్ నూరు



**అనంతపురం టౌన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** అనంతపురంలోని జిల్లా పరిషత్ ఆవరణలో ఏసీబీ అధికారుల బృందం బుధవారం దాడులు చేసింది. ఇక్కడి రాష్ట్ర ఆడిట్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారుల తనిఖీలు చేపట్టడం కలకలం రేపింది. ప్రతి పనికి డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలపై పలువురు ఉద్యోగుల ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారుల బృందం రంగంలోకి దిగింది. ఆడిట్ కార్యాలయ సీనియర్ ఆడిటర్ లక్ష్మీనారాయణ, అటెండర్ నూరు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు. అనంతపురంలోని రాజేంద్ర మున్సిపల్ స్కూల్ లో పని చేసి రిటైర్డ్ అయిన శ్రీనివాసులు అనే వ్యక్తి నుంచి రూ.10 వేలు సీనియర్ ఆడిటర్ డిమాండ్ చేశారు. ఆ డబ్బు అటెండర్ నూరు చేతికి ఇవ్వాలని చెప్పగా.. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ సీఐ హమీద్ ఖాన్ బృందం వలపన్ని అవినీతికి పాల్పడిన ఇద్దరు ఉద్యోగులను అరెస్ట్ చేయడం కలకలం రేపింది.ఏసీబీ అధికారుల దాడులతో జెడ్పీ ఉద్యోగులూ ఉలిక్కిపడ్డారు.లి

## పెళ్లకూరు వద్ద రోడ్డు ప్రమాదం: ఒకరికి తీవ్రగాయాలు



**పెళ్లకూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 15:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల పరిధిలో మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నాయుడుపేట నుంచి కాళహస్తి వైపు బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తిని వెనుకనుంచి వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో వెంకటరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఎన్. అన్నారెడ్డి (55) తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే గాయపడిన వ్యక్తిని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రవాణా చేశారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854